
ANDHRA PRADESH EDITION
WEDNESDAY 10 MAY 2023
CHAITHANYA RATHAM



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఏపీలో విచ్చలవిడి గంజాయి వినియోగం యువత భవిష్యత్తుని నాశనం చేయడమే కాదు. ఏకంగా ప్రాణాలను కూడా తీస్తోంది. విజయవాడ సమీపంలో గంజాయి మత్తులో జరిగిన చిన్న గొడవ ఏకంగా అజయ్ సాయి అనే యువకుడి ప్రాణాలు తీసింది. మరో 5గురిని హంతకులను చేసింది. దీనికి ఈ ప్రభుత్వ సమాధానం ఏంటి?

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



# సంకల్పమే ఆయుధంగా..

ప్రజలతో మమేకమవుతున్న చంద్రబాబు, లోకేష్

పాలకపక్షానికి ముచ్చెమటలు పట్టిస్తున్న టీడీపి

ప్రభుత్వం దిగిరాక తప్పని అనివార్య పరిస్థితి కల్పించిన చంద్రబాబు

అవినీతి తిమింగలాలపై లోకేష్ పోరు

రాష్ట్రవ్యాప్తంగా సెల్ఫీ ఛాలెంజ్ లకు లోకేష్ మార్గదర్శనం

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం సాగిస్తున్నారు. ఒక రాజుకు సర్వసైన్యాధ్యక్షుని తరహాలో చంద్రన్న దళపతి గా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజా శ్రేయస్సుకోసం జరుగుతున్న పోరులో ముందువరుస యోధునిగా నిలిచారు. ఒక వైపు చంద్రబాబు, మరో వైపు లోకేష్ లు ప్రజాక్షేత్రంలో సమస్యల పరిష్కారం కోసం జరుపుతున్న పోరు టీడీపి శ్రేణులకు ఉత్తేజం కలిగించటం తో పాటు బాధిత ప్రజానీకానికి ఒక భరోసా కల్పిస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల కారణంగా తల్లడిల్లిన రైతాంగానికి చంద్రబాబు బాసటగా నిలిచిన తీరు పాలకులకు చెంపపెట్టులా

IIIలో



# యువగళంకు అడుగడుగునా నీరాజనాలు

ఉత్సాహంగా సాగుతున్న యువగళం పాదయాత్ర

కోడుమూరు నియోజకవర్గంలో సమస్యల వెల్లువ

సంఘీభావం తెలిపిన బాలకృష్ణ చిన్నకుమార్తె తేజస్విని

యాత్రలో పాల్గొన్న మాజీమంత్రులు ఆలపాటి, అఖిలప్రియ



యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర 94వరోజు (మంగళవారం) కోడుమూరు నియోజకవర్గ పరిధిలో ఉత్సాహంగా సాగింది. దారిపొడవునా కోడుమూరు ప్రజలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. కోడుమూరు నియోజకవర్గం పుల్లయ్య కాలేజ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర

Iలో

**'జగనన్నకు చెబుదాం' ఉత్తుత్తి కార్యక్రమం: వర్ల రామయ్య**

Vలో

**'జగనన్నకు చెబుదాం' పొలిటికల్ స్టంట్: యనమల రామకృష్ణుడు**

VIలో




వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతారని చెప్పేసాను!

# చేతగాని సిఎం తక్షణమే తప్పుకోవాలి

## మాజీమంత్రి కన్నా డిమాండ్

టిడిపియే అన్నదాతలకు న్యాయం చేస్తుంది

సిఎం అన్నదాతలకు క్షమాపణ చెప్పాలి

రూ. 3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏమైందో సమాధానం చెప్పాలి

రైతు భక్షక కేంద్రాలుగా మారిన ఆర్బీకేలు

రైతులకు ఏవిధంగా న్యాయం చేస్తారో చెప్పాలి



అన్నదాతలను ఆదుకోవటం ప్రభుత్వ కనీస బాధ్యత. ఈ ముఖ్యమంత్రికి ఆ పని చేయటం చేతగావటం లేదు. అందువల్ల తక్షణమే పదవినుంచి తప్పుకోవాలి. అన్నదాతలకు ఎలా న్యాయం చేయాలో తెలుగుదేశం పార్టీ చేసి చూపిస్తుంది అని అని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్నా మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తమకష్టం చెప్పుకోవడానికి వెళ్లిన రైతుల్ని ఎర్రిపప్ప అని తూలనాడిన మంత్రిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలి. మంత్రి రైతుల్ని అవమానించినందుకు నైతికబాధ్యత వహిస్తూ, ముఖ్యమంత్రి అన్నదాతలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. రైతులు, రాష్ట్రం ఏమైపోయినా పర్లేదు. ముఖ్యమంత్రి కుర్చీఉంటే చాలు. తనకు రావాల్సిన ఆదాయం వస్తుంది అన్న ధీమాలో జగన్ ఉన్నాడు అని విమర్శించారు. పంటలబీమాసొమ్ము సకాలంలో చెల్లించని జగన్ ప్రభుత్వ నిర్లక్షమే రైతులకన్నీళ్లకు ప్రధానకారణమన్నారు.ధాన్యం కొనుగోళ్లపేరుతో మిల్లర్లు, ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న రైతులదోపిడీ జగన్మోహన్ రెడ్డికి కనిపించడంలేదా? అని ప్రశ్నించారు. ధాన్యంకొనుగోళ్లలో జరిగే అక్రమాలు అరికట్టి, రాష్ట్రంలోని ప్రతిధాన్యం గింజను ప్రభుత్వమే నేరుగా గిట్టుబాటుధరకు కొనాలి. తనపార్టీ మేనిఫెస్టోలో పెట్టిన రూ.2వేలకోట్ల ప్రకృతివిపత్తుల సహాయనిధి, రూ.3వేలకోట్ల ధరలస్థిరీకరణ నిధి ఏమైందో జగన్ రైతులకు

IIIలో

చైతన్యరథం

https://www.telugudesam.org/



అకాల వర్షానికి తడిసిన పంట రోడ్లపై, కళ్ళల్లోనే ఉందని రైతు వద్ద తడిసి మొలకెత్తిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, లేదంటే రైతులకు ఆత్మహత్యలే శరణ్యం

– కిమిడి కళా వెంకటరావు, మాజీ మంత్రి

# మే 18 చంద్రబాబు పర్యటనకై టిడిపి నాయకులు సమావేశం



విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, పెందుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు బుద్ధా నాగ జగదీశ్వరరావు, అనకాపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ నిర్వాహకులు రవి యాదవ్ గారు సమక్షములో శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18 తేదీన ఉన్న నేపథ్యంలో ప్రణాళికా ఏర్పాట్లు గురించి మాట్లాడటం జరిగింది. దీనిలో ప్రధానంగా చంద్రబాబు బహిరంగ సభా ప్రాంగణం, రోడ్ షో రూట్ మ్యాప్, ట్రాఫిక్, పోలీస్ భద్రతా నియంత్రణా చర్యలు వంటి వివిధ అంశాల మీద సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండల ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట టీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, పొట్నూరు వెంకట రత్నాజీ, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుల ప్రభుత్వమే ఆదుకోవాలి



ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ చేబ్రోలు మండల తహసీల్దార్ వారి కార్యాలయంలో తహసీల్దార్‌కి, మండల వ్యవసాయ శాఖ అధికారికి చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, భారీ వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాలతో మాగాణిలో నీరు నిలవడంతో ధాన్యాన్ని పొలం నుంచి రోడ్డుపైకి చేర్చేందుకు రైతులు అధికమొత్తం ఖర్చు చేశారు. ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వీరిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. 75 కేజీల ధాన్యం బస్తాకు అదనంగా 5 కేజీలు చొప్పున, లారీ లోడు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు అదనంగా దోపిడీ చేసేవారిపై చర్యలు తీసుకోవాలి. రైతుల వద్ద ఎదురు నగదు కట్టించుకున్న ప్రతి రూపాయి తిరిగి రైతుకు చెల్లించాలి. ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టకుండా మోసం చేసినందుకు పంటచేలో నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.25వేలు పరిహారం చెల్లించాలి. వరి, మొక్కజొన్న, తెల్లజొన్న రైతుకు ఎకరాకు రూ25 వేల చొప్పున పరిహారం అందజేయాలి. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతును ఎర్రిపప్ప అని దుర్భాషలాడిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తక్షణమే వారికి క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తోట్లవల్లూరు బస్టాండ్ సెంటర్ నుండి మండల రెవెన్యూ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేకుండా పోయిందని అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పాడైపోయిన పంటలను మద్దతు కొనుగోలు చేయాలి. నష్టపోయిన ప్రతి రైతుకి సకాలంలో నష్టపరిహారం చెల్లించాలి. రైతులకి న్యాయం జరిగేంతవరకు రైతులకు అండగా తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. అన్నదాత పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనేవరకు ఈ ఉద్యమం కొనసాగిస్తాం. ఎప్పటిలోపు ఈ పంట కొనుగోలు చేస్తారో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ రైతులు అకాల వర్షాలకు పంట నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, వైసీపీ మంత్రులు రజనీకాంత్ పై విమర్శలు చేస్తూ రైతులను గాలికి వదిలేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు నక్కలపూడి మురళి, చిరుమామిళ్ల మోహన్ మంజు, వడ్డే సాయి శోభన్, లుక్క రేణుకా రావు, బొడ్డు సుగుణాకర రావు కొల్లి శ్రీనివాస్ రెడ్డి వంశీకృష్ణారెడ్డి రామకృష్ణారెడ్డి ఈడే వాసు డొక్కు శివశంకర్ గొరిపర్తి యేసు వల్లూరు రాంబాబు పాముల ప్రకాష్ ఇడుపుగంటి చిన్నారి వల్లూరు కుమార్ వల్లూరు సుదర్శన్ వీరంకి కృష్ణ లుక్కా రమణ నిమ్మగడ్డ రాకేష్ గోళ్ళ శివ తోట సాయి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతులకు గోనె సంచులు కుడా నిర్ణీత సమయానికి అందించకుండా రైతన్నల జీవితాలతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నారు ఆరోపిస్తు పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి అధ్వర్యంలో రైతులు విన్నూతముగ చిరిగిన గోనే సంచులను మోటార్ సైకిళ్ళు కట్టుకొని తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాజ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వేపాడలో టిడిపి నాయకులు ఆత్మీయ సమ్మేళ సమావేశం



వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, వేపాడ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనం సమావేశమునకు ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల ఓటమి తరువాత నుండి ఇప్పటి వరకూ పార్టీకి కష్టకాలంలో వెన్నుదన్నుగా ఉన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీకి వారి సేవలు అందిస్తామని తెలిపిన వేపాడ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నిరుజోగి ముత్యాలనాయుడు, దాలి నాయుడు మాస్టర్, మిల్క్ సొసైటీ రంభ శంకరావు మాస్టర్, శిరికి రమణ, సూరిబాబు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



కొమరాడ మండలములో పాలెం, మాద లంగి పంచాయతీలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రబీలో రైతులు పండించిన మొక్కజొన్న, ఉద్యానపంటలు అరటి, పామ్ ఆయిల్, జీడీ మామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనంతరం నష్టపోయిన రైతులకు పంటనష్టం, క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వలని కొమరాడ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో కురుపాం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మధుసూధనరావు, అరకు పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు వెంకటనాయుడు, మాజీ జెడ్ .పి చైర్మన్ సుదర్శనరావు, సీనియర్ నాయకులు పొట్నూరు వెంకట నాయుడు, కృష్ణబాబు, పడాల హరి భాను తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వర్షాలకు తడిచిన ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను నట్టేట ముంచుతున్న జగన్ ప్రభుత్వం. తడిసి మొలకెత్తిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి. లేదంటే రైతులకు ఆత్మహత్యలు శరణ్యం

– నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ ఉప ముఖ్యమంత్రి

## నష్టపోయిన రైతులను ఆదుకోవలంటూ తహసీల్దార్‌కి వినతి: జ్యోతుల



గత పదిహేను రోజుల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోమని, తగిన పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సమస్యలపై నిరసన తెలిజేస్తూ, నవీన్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రావు, కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరావు (కొండబాబు), పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా,రూరల్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, వాసిరెడ్డి ఏసుదాసు, కరప మండల టీడీపీ అధ్యక్షులు దేవు వెంకన్న రైతుల డిమాండ్లతో కూడిన వినతిపత్రంను ఎం.ఆర్.ఒ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మీడియాతో మాట్లాడుతూ తడిచిన ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను నట్టేట జగన్ రెడ్డి నట్టేట ముంచటమే కాకుండా బస్తాకు 12 కేజీల కోత పెట్టడం దుర్మార్గం అని ఇది చాలదనిట్టు బస్తాకు రూ.200 ఇవ్వాలంటూ మరో వైపు మిల్లర్లు డిమాండ్ చేస్తున్నా కనీసం జగన్ రెడ్డి స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు.

**డిమాండ్లు**

ఉచిత పంట బీమా పథకం అని చెప్పి ఇప్పటివరకు రబీకి బీమా ప్రీమియం చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, వరి, మొక్కజొన్న రైతుకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందజేయాలన్నారు. పిడుగుపాటు గురై మరణించిన కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించాలన్నారు.

## ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేయాలి: నల్లమిల్లి



అనపర్తి తహసీల్దార్ కార్యాలయంలో తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటకు ఎకరానికి రూ.25,000/- నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనపర్తి తహసీల్దార్ వినతిపత్రం అందచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అనపర్తి మండల నాయకులు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గోదావరి జిల్లాలో వరి పండించిన రైతు జగన్ ప్రభుత్వ వైఫల్యం వలన పూర్తిగా నష్టపోవడం జరిగింది. ప్రధానంగా ఈవేళ ప్రకృతి వైపరీత్యం వలన రైతు నష్టపోయాడు అనేది వాస్తవం కాదు అని అన్నారు. ఇది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వలన నష్టపోవడం జరిగింది. సరైన సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే రైతులు కోతలు పూర్తి చేసుకుని నష్టాల నుండి బయటపడే పరిస్థితి ఉంది. అదే విధంగా ఈవేళ పూర్తి స్థాయిలో కోతలు అవ్వలేదు దాదాపు 50% పంట ఇంకా పొలాలలో ఉండి పోయినా పరిస్థితి మనం చూస్తున్నాం. దానికి పంట నష్ట పరిహారం ఇవ్వాలిసిన అవసరం ఉన్న ఇంతవరకు ఎన్యూమరేషన్ చేయలేదు. ఎప్పుడైతే చంద్రబాబు గత వారం ఉభయ గోదావరి జిల్లాలో పర్యటన చేశారో అప్పటికప్పుడు హడావిడిగా వ్యవసాయ శాఖ అధికారులు కానీ, పౌర శాఖ అధికారులు కానీ, మంత్రులు కానీ ప్రకటనలు జారీ చేశారు కానీ నేటికీ ప్రకటనలు కార్యరూపం దాల్చలేదు. ప్రతి గింజ కొంటామని పౌర శాఖ మంత్రి కానీ, కమిషనర్ కానీ ప్రకటిస్తున్నారు. ఈవేళ ప్రతి గింజ కొంటున్నారు కానీ మద్దతు ధరకు ఎక్కడ కొనటం లేదు. టిడిపి తరుపున డిమాండ్ చేసేది ఒక్కటే తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన కూడా ప్రతి గింజ మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. ధాన్యం మొలకెత్తిన కూడా పక్కన ఉన్నా తెలంగాణా రాష్ట్రంలో ఏ విధంగా మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందో ఆ విధంగా ఇక్కడ కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## మొలకెత్తిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



పంట చేతికందే సమయంలో గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు అన్నదాతలు కుదేలయ్యారని రైతులతో కలిసి బస్టాండ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తానని చెప్పిన సీఎం జగన్మోహన్ రెడ్డి హామీలు ఆచరణలో లేవన్నారు. మండల వ్యాప్తంగా 50 నుంచి 60 శాతం అకాల వర్షానికి తడిసిన పంట రోడ్లపై, కళ్ళల్లోనే ఉందని రైతు వద్ద ప్రభుత్వం తడిసి మొలకెత్తిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, లేదంటే రైతులకు ఆత్మహత్యలు శరణ్యమని అన్నారు. ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి వెంటనే పరిహారం చెల్లించాలన్నారు. వర్షానికి దెబ్బతిని రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ఉచిత పంట బీమా చెల్లించాలని, రైతులను ఎర్రి పప్ప అని దుర్భాషలాడిన మంత్రి కారుమూరి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే (3626) బొండాల రకం ధాన్యాన్ని రైతుల వద్ద నుండి వెంటనే కొనుగోలు చేయాలని, వరి, మొక్కజొన్న రైతుకు ఎకరానికి 30వేలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాహశీల్దార్ ఐపి శెట్టికి సమర్పించారు.

## పంట మునిగింది పరిహారం ఇవ్వండి అంటూ తహసీల్దార్‌కి వినతి



మన దెందులూరు నియోజకవర్గంలో పంట మునిగింది పరిహారం ఇవ్వండి అని కార్యక్రమంలో భాగంగా ఏలూరు తహసీల్దారు మండల పార్టీ అధ్యక్షులు నంబూరు నాగరాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ మల్కాపురం పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరం కలిసి వినతి పత్రం అందజేశారు. వర్షాలకు తడిచిన ధాన్యం, మొక్కజొన్న పంటలను



ప్రభుత్వం వెంటనే కొనాలని, దెబ్బతిన్న పంటలను నష్ట పరిహారం అంచనా వేసి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కొయ్యలగూడెం తహశీల్దార్‌కి నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొరగం మాట్లాడుతూ అకాల వర్షాలకు పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే జగన్ కనీసం పట్టించుకోవటం లేదని, ఫంక్షన్లకు వెళ్లే తీరిక ఉన్న జగన్‌కి రైతులను పరామర్శించి వారికి అండగా నిలబడటానికి సమయం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతుల తగిని పరిహారం ఇవ్వలంటూ తహసీల్దార్‌కి వినతి



అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలంటూ భీమడోలు తాహశీల్దార్‌కి ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా గన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది రోజులుగా కురిసిన అకాల వర్షాలకు 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి పశ్చిమ గోదవరి జిల్లాకు సంబంధించి పౌరసరఫరాల శాఖా మంత్రి ఉన్నా రైతులకు జరిగింది శూన్యం. వెర్రిపప్ప మంత్రి(బుజ్జి నాన్న) రైతులకు సంచులిచ్చి ఆదుకో అంటూ గన్ని ఎద్దేవా చేశారు. క్రాప్ ఇంసూరెన్స్ అని మాయమాటలు చెప్పావు కాని సగం మందికి కూడా ఇన్సూరెంస్ కట్టలేదు. రైతులకు ఇన్సూరెస్ కట్టడానికి కూడా డబ్బులు లేని నువ్వు పరిపాలనకి అనర్హుడవు అని ఆరోపించారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



కోనసీమ జిల్లా, కొత్తపేటలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు ఎంతగానో నష్టపోయారు. ధాన్యం తడిచిపోయింది. సకాలంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదు. కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బండారు సత్యానందరావు పిలుపుమేరకు కొత్తపేటలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులుతో కలిసి కొత్తపేట మండల టిడిపి నేతలు నిరసన తెలియజేస్తూ తాహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వ్యవసాయ రంగాన్ని తీర్వ సంక్షోభంలో పడవేసిన ఘనత జగన్ రెడ్డిది. గత సారవా పంట డబ్బులు నేటికి రైతులకు అందలేదు. మొక్కజొన్న యార్డ్ ద్వారా కొనుగోలు చేస్తామని ఇప్పటివరకు ఆదుకోలేదు. ప్రతి ఒక్క రైతుకి నష్ట పరిహారం ఇచ్చి, ఆదుకోవాలి. - బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే



## 'సెంట్రల్‌లో'లో టిడిపి నూతన కార్యాలయం ప్రారంభం

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని మంగళవారం ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఆయనతోపాటు టిడిపి నేతలు కేశినేని శివనాథ్(చిన్ని), బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, నెట్టెం రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## రైతులను తక్షణం ఆదుకోవాలి

ఇబ్రహీంపట్నం మండలం : పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, దెబ్బతిన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయం ఎదుట మండల, పురపాలక టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ షరతులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. నిబంధనలు సడలించి ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారం క్వింటాల్ 1962 కు రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయటం సరికాదన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తాహసిల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.

## రైతుల కష్టాలుపట్టని సీఎం?

చిలకలూరిపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ చిలకలూరిపేట రూరల్ మండలం రైతు సంఘ నాయకులు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి, తహశీల్దార్ సుజాతకి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పంట నష్టపరిహారం చెల్లించాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు రైతులను పలకరించిన పాపాన పోలేదు? ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, శాసనసభ్యులు కానీ, ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని భరోసానిస్తూ వారికి నష్టపరిహారం చెల్లిస్తున్నా, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కనీసం పంట నష్టపరిహార అంచనాలు తయారు చేయకపోగా, గడచిన రెండు సంవత్సరాలు కాలంగా పంట నష్టపోయిన రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందలేదన్నారు. రైతన్నను ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, జవ్వాజి మదన్ మోహన్, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సోంబాబు, కోడె హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# రైతన్నకు తోడుగా టిడిపి

**అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి శ్రేణుల ధర్నాలు**

**రైతులకు అన్యాయం చేస్తే పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిక**



నందిగామ : అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలంటూ నందిగామ ఆర్డీవో కార్యాలయం ఎదుట మంగళవారం రైతులు, రైతు నాయకులు తెదేపా నేతల బృందంతో కలిసి తెదేపా నేతలు మెడకు ఉరితాడు బిగించి వినూత్న నిరసన చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో రైతులకు నష్టపరిహారం అందజేయాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో రైతులు పంట నష్ట పోయారని, అధికారులు కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పొలాలను సందర్శించింది లేదని విమర్శించారు. రైతు భరోసా కేంద్రాలు అన్నీ బోగస్ కేంద్రాలుగా మారిపోయాయని, రైతుకు పంట నష్టం వెంటనే ఇవ్వాలని, లేదంటే రైతుల తరపున టిడిపి పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



### ముప్పాళ్లలో...

సత్తెనపల్లి (ముప్పాళ్ల) : పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే నష్ట పరిహారాన్ని అందజేసి ఆదుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు రావిపాటి నానయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముప్పాళ్ళ మండల కేంద్రంలో రైతులతో కలిసి మంగళవారం నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ భవాని శంకర్‌కు తెదేపా నాయకులు, రైతులతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ముప్పాళ్ళ మండలంలో పలు గ్రామాల్లో మొక్కజొన్న, వరి పంటలు అకాల వర్షాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తక్షణమే అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలూరి యల్లమంద, పాతూరి అయోధ్య రామారావు, అబ్దుల్ మజీద్ ,షేక్ సిలారుద్దీన్ బాషా,షేక్ సైదా, పఠాన్ మహాబు సుభాని, క్రిష్టిపాటి సుబ్బారెడ్డి, మేడా వెంకటేశ్వర్లు,సయ్యద్ అన్వార్, గోనుగుంట్ల జగన్ మోహన్ రావు, అత్తోట పూర్ణ,తొలుసూరి బ్రహ్మయ్య, గణికపూడి పూర్ణబాబు, బొప్పుడు ఖాజా,ఈదర కోటేశ్వరరావు, బొప్పాడి లక్ష్మణరావు,బోడపాటి శ్రీనివాసరావు, బత్తుల వెంకటరావు,బత్తుల జగన్ మహన్రావు గుర్రం నరేంద్ర,కామేపల్లి గోపి కృష్ణ వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



### తోట్లవల్లూరు మండలంలో...

రైతులకు జరిగిన పంట నష్టాల మీద మరియు రైతుకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతూ మండల ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది పామర్రు నియోజకవర్గం వర్ల కుమార్ రాజా గారు వారితోపాటు మండల అధ్యక్షుడు శివరం ప్రసాద్ జీసీలకు గురుమూర్తిగారు మరియు రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది.

### వేలేరుపాడులో....



వేలేరుపాడు మండలం: దెబ్బతిన్న పంటలను అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని, తడిచిన పంటలను ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల టిడిపి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గొంది నాగేశ్వరరావు, మాజీ జడ్పీటిసి శాఖమూరి సంజీవులు, నూపా శ్రీరాములు, కొమ్మన వెంకటేశ్వరరావు, కోటిపల్లి ముత్యాలారావు, అమరవరపు వెంకన్న, పద్దం రమేష్, కురిమెల్ల సుధాకర్, కొరాటు సత్యనారాయణ, సరిహద్దు వీర్రాజు, పుల్లారావు, కురిమెళ్ళ కృష్ణ గార్లు తదితరులు పాల్గొన్నారు.

### గంపలగూడెంలో...



గంపలగూడెం : రంగుమారిన తడిసిన ధాన్యానికి సరైన మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు చెంచురెడ్డి, సీనియర్ నాయకులు యనమద్ది పుల్లయ్య చౌదరి, మాజీ జెడ్పిటీసి సభ్యులు దిరిశాల వెంకటకృష్ణారావు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రైతులను ఆదుకోవాల్సిన అధికార పార్టీ ఇప్పటివరకు కనీసం పంట నష్టపరిహార అంచనాలు కూడా వేయకపోవడం జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం

– సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

## ఈ నెల 21న నెల్లూరులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



నెల్లూరు నగరంలో ఈ నెల 21న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా కార్యక్రమ నిర్వహణ, స్థల పరిశీలన తదితర అంశాలపై నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పలు అంశాలపై నేతలకు సూచనలు జారీ చేశారు. సమావేశంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, తాళ్ళపాక అనురాధ, రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో కోలుకోలేని రైతులను ఆదుకోవాలని ఎమ్మార్వోకి వినతి



ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ యడ్లపాడు మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం ఎమ్మార్వోకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరసరావుపేట పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షుడు వీరారెడ్డి, ముద్దన నాగేశ్వరరావు మాట్లాడుతూ మొద్దు నిద్రపోతున్న వైసిపి ప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాలు కాలంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వము నుండి ఎలాంటి సహాయ సహకారాలు అంద లేదన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో కల్లాల మీద ఉన్న మిర్చి తడిచిపోయింది పంట చేతికి రాబోతున్న మొక్కజొన్న కూడా తడిచిపోయి పంటలు పూర్తిగా దెబ్బతిని ఆరు కాల కష్టపడి చమటోడ్చిన రైతాంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. లక్షల్లో పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతికి రాబోయే సమయానికి సెరాఘాతంలా పడిన అకాల వర్షాలతో రైతాంగం కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారు. ఆదుకోవాల్సిన అధికార పార్టీ ఇప్పటివరకు కనీసం పంట నష్టపరిహార అంచనాలు కూడా తయారు చేయకపోవడం జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, తెలుగు రైతు నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు మద్దుకూరి వీరారెడ్డి, యడ్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోపూరి రామారావు, నరసరావుపేట పార్లమెంట్ కార్యదర్శి పోపూరి వెంకయ్య, ఎడ్లపాడు మండల ప్రధాన కార్యదర్శి పుల్లగూర సునీల్, సామినేని రంగారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 10లో టాపర్‌గా నిలిచిన పఠాన్ ఫర్హాన్‌కు ఘన సన్మానం



నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోగల 15వ డివిజన్ మసీద్ సెంటర్‌లో నివాసముంటున్న పఠాన్ ఫర్హాన్ పదో తరగతిలో రాష్ట్రంలో మూడవ ర్యాంకు, నెల్లూరు జిల్లాలో మొదటి ర్యాంకు సాధించినందుకుగాను బాలకృష్ణ సేవా సమితి వారి చిరు కానుక, నెల్లూరు నగర ఇందార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఘన సన్మానం. ఈ మేరకు డివిజన్ అధ్యక్షులు కేపీ చౌదరి, ప్రధాన కార్యదర్శి బషీర్ తల్లిదండ్రులైనటువంటి జాఫర్, తల్లి అయినటువంటి నజిరాని కలిసి ఘనంగా సన్మానించారు. ఇందులో పాల్గొన్నటువంటి వారు 15 డివిజన్ అధ్యక్షులు కేపీ చౌదరి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ బషీర్, బూత్ కన్వీనర్లు వెనుకల సురేష్ బాబు దివిశెట్టి సుబ్రహ్మణ్యం పరుచూరి వెంకటరమణ ఏకశిరి మురళి ఎస్కే నవీన్ భాష, సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే



అకాల వర్షాలు కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిదేనని తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు డిమాండ్ చేశారు. సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ నుండి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు తమ పూర్తిస్థాయి మద్దతు తెలుపుతూ పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసిల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి రైతు సమస్యలు ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని లేనియెడల తెలుగుదేశం పార్టీ రైతులు అండగా నిలబడి ఎటువంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందని పార్టీ నేతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ మండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం యువగళం 94వ రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



## పంట నష్టం అంచనా వేసి త్వరితగతిన పరిహారం అందించాలంటూ తహసీల్దార్‌కి వినతి

స్థానిక తాశీల్దార్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ వెళ్లి బాపట్ల తాశీల్దార్ సిహెచ్ సుధారాణికి వినతి అందజేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట నష్టం అంచనా వేసి త్వరితగతిన పరిహారం అందించాలి.అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమము లో తెలుగుదేశం పార్టీ రైతు నాయకులు,రాష్ట్ర నాయకులు,పార్లమెంట్ నాయకులు,బాపట్ల పట్టణ, మండల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పంట మునిగింది పరిహారం ఇవ్వండి అంటూ ఎంఆర్ఓకి వినతి

వేమూరు నియోజకవర్గం కొల్లూరులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, కొల్లూరు మండల మాజీ ఎం.పి.పి అయిన కనగాల మధుసూధన్ ప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో కష్టాల్లో ఉన్న అన్నదాతకు అండగా నిలిచి వారి కష్టాలను తీర్చేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, పంట మునిగింది పరిహారం ఇవ్వండి అంటూ తెలుగుదేశం పార్టీ ఎంఆర్ఓకి వినతి పత్రం అందజేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుల సత్తా చాటి, తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా కొల్లూరు మండలంలోని తెలుగు రైతు నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,తెలుగుదేశం పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయుంతం చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఇటీవల కురిసినా వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రైతులకు త్వరితగతిన నష్ట పరిహారం అందజేయాలనే కనీస బాధ్యత ముఖ్యమంత్రి జగన్ లేకపోవడం దారుణం.
- పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే

## అధికారుల నిర్లక్ష్యం వల్లే తాగునీరు కలుషితం: కాలవ



గుమ్మఘట్ట మండలం, బేలోడు గ్రామంలో కలుషిత నీరు తాగి పదిమంది అస్వస్థతకు గురి కావడం బాధాకరమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తాగునీరు కలుషితమై వాంతులు, విరేచనాలతో చికిత్స పొందుతున్న ఆగ్రామ బీసీ కాలనీ వాసులను ఆయన స్థానిక ఆసుపత్రిలో పరామర్శించారు. కలుషిత నీటి ద్వారానే తాము అనారోగ్యానికి గురయ్యామని పలువురు బాధితులు కాలవకు తెలిపారు. స్థానిక సర్పంచి, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందన్నారు. అస్వస్థకు గురైన వారందరూ నిరు పేద కుటుంబాలకు చెందినవారన్నారు. మూడు నెలలుగా బేలోడు గ్రామంలో తాగు నీరు సక్రమంగా రావడం లేదని గ్రామస్థులు మాజీమంత్రితో మొరపెట్టుకున్నారు. ఆర్. డబ్ల్యూ.ఎస్. అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు ఆవేదన చెందారు. జిల్లా కలెక్టర్ స్పందించి బేలోడు గ్రామాన్ని సందర్శించడంతో పాటు శుద్ధమైన మంచి నీటిని సరఫరా చేయాలని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. త్రాగు నీటి కాలుష్యానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నాగరాజు, కాలవ సన్నన్న, బేలోడు సంజీవ, సర్పంచ్ నాగరాజు, రోశయ్య, ఏకాంతప్ప కరెన్న, వేణు, బంజోబ, యువత అశోక్, సత్తి, కృష్ణ,ప్రహ్లాద, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి



అకాల నష్టంతో నష్టపోయిన రైతన్న ఆదుకోవాలని కోరుతూ సింగనమల మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం జరిగిన ధర్నా కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు రామలింగారెడ్డి సీనియర్ తెలుగుదేశం నాయకులు మారుతి నాయుడు జిల్లాపార్టీ కోశాధికారి ఈడిగ శ్రీనివాసులు మాసుల చంద్రమోహన్ హాజరై తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వారాల్లో కురిసిన అకాల వర్షానికి జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షానికి తడిసిన పంట కళ్ళల్లోనే ఉందని రైతు వద్ద ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయాలని, లేదంటే రైతులకు ఆత్మహత్యలు శరణ్యమని అన్నారు. ఉచిత పంట బీమా చెల్లించాలని, రబి పంట బీమా ప్రీమియం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను ఎర్రి పప్ప అని దుర్భాషలాడిన మంత్రి కారుమూరి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిక్కాల్ల చంద్రాయుడు వెంకటరాముడు మునింద్ర, కొయ్యగూరపెద్దన్న, బండి వెంకటనారాయణ, నారాయణస్వామి, ముంత వెంకటేష్, తలిమెల చిరంజీవి, డాల్ వీరనారాయణ మొండిపోగుల ఎర్రిస్వామి, ఫక్కృద్దీన్ పెరవలి, రాజుసోదనపల్లి, శ్రీనివాసులు, బోయ సుధాకర్, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి: ఆలం



సింగనమల నియోజకవర్గం నార్పల మండలంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల రైతుల వివరాలు నమోదు చేసుకొని నష్ట పరిహారం అందజేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆలం వెంకట నరసనాయుడు ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచిందన్నారు. అధికారులు పొలాల్లోకి వెళ్లి అకాల వర్షానికి పంట నష్ట పోయిన అర్హులు అయిన రైతుల జాబితా తయారు చేసి నిజంగా పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రాప్ బుకింగ్ సంబంధం లేకుండా అధికారులు పొలాల్లోకి వెళ్లి పంట వేసి నష్ట పోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిట్టు రంగారెడ్డి, మండల కన్వీనర్ ఎర్రి నాగప్ప, తెలుగు యువత చంద్రబాబు, క్లస్టర్ ఇంచార్జ్ లు పి ఎల్ లక్ష్మీనారాయణ, కుళ్లాయప్ప, రైతు అధికార ప్రతినిధి రాజగోపాల్, సర్పంచ్ నాగార్జున, గ్రామ కమిటీ అధ్యక్షుడు భక్తవత్సల్, సత్తి, సోషల్ మీడియా దాసరి రాము, బూత్ కమిటీ నాగేంద్ర, చక్రవర్తి, గణేష,మహేష హరీష్,తలారి మహేష్, వంశి,మధు, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు త్వరితగతిన నష్ట పరిహారం ఇవ్వాలి



ఇటీవల కురిసినా వర్షాలకు శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలంలో దెబ్బతిన్న పంటలకు త్వరితగతిన రైతులకు నష్ట పరిహారం అందజేయాలి అని నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటీమడుగు కేశవరెడ్డి, జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు మాజి జెడ్పీటీసీ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్, లక్ష్మీనారాయణ ,కేశన్న ఎస్.నారాయణ స్వామి, మల్లికార్జున రెడ్డి, మల్లేసు, బోలె అక్కులప్ప, లోక్ నాథ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, గంపన్న, రంగమ్మ, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ స్థానిక ఎమ్మిగనూరు మండల తహసీల్దార్ వారికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మిగనూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు.



హిందూపురం నియోజకవర్గం పెనుకొండ రొద్దం మండలం క్లస్టర్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గ్రామము రొద్దం బిసి కాలనీలో గ్రామ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు. నియోజకవర్గ అధ్యక్షులు ఈ చిన్నప్పయ్య మండల కన్వీనర్ ఎం నరహరి టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు వి చంద్రశేఖర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఉగ్రప్ప మాజీ ఎంపిటీసి కె చంద్రశేఖర్, రొద్దం కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు హక్ బర్అన్నా ఈసి హరీష్ ఎస్ఎన్ రుద్రప్రసాద్ నజీర్ నాగేంద్ర ముత్యాలు సిద్దన్న రామచంద్ర గోపాల్ మల్లేష్ శ్రీరాములు ఈ రామంజి కొల్ల కుంట సిద్ధప్ప సి బాబు, టీడీపి కార్యకర్తలు, టీడీపి కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు గురించి వివరించారు.

## రైతులను పట్టించుకొనే వారే కరవయ్యారు



ఈ రాష్ట్ర రైతాంగానికి ప్రజలకు జగన్ రెడ్డి శాపంగా మారారని అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. ఎన్టీఆర్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి తాహసిల్దార్ కార్యాలయం ఎదుట టిడిపి శ్రేణులు బైఠాయించి అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాహసిల్దార్ కార్యాలయం ఎదుట మామిడి, వేరుశనగ, మొక్కజొన్న, వరి,టమోటా పంటలను చూపిస్తూ వినూత్న రీతిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి హయాంలో సబ్సిడీ రూపంలో రైతులను ఆదుకున్న ఘనత టిడిపికే దక్కిందన్నారు. దాంతో పాటు అకాల వర్షాలకు రైతులు నష్టపోతే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ఆదుకున్నారన్నారు రైతు సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కానీ నేడు వైసీపీ ప్రభుత్వం రైతు గోడును పట్టించుకునే వారే కరవయ్యారని విమర్శించారు. రైతు భరోసా కేంద్రాలన్నీ వైసీపీ ప్రభుత్వానికి ప్రచార కేంద్రాలుగా మారి బోగస్ కేంద్రాలుగా అవుతారమెత్తాయని పేర్కొన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50,000 రూ" నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు అండగా టిడిపి ఉంటుందన్నారు.

చైతన్యరథం

# యువగళంకు అడుగడుగునా నీరాజనాలు

(మొదటి పేజి తరువాయి)

వెంకయ్యపల్లి మెయిన్ రోడ్డు, రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయం, వెంకయ్యపల్లి, రాంభూపాల్ నగర్, మిలటరీ కాలనీ, తాండ్రపాడు మీదుగా గార్గేయపురం శివారు విడిది కేంద్రానికి చేరుకుంది. దారిపొడవునా వివిధ గ్రామాల ప్రజలు, ఎస్సీలు, మైనారిటీలు, ఈడిగలు, వృద్ధులు, వికలాంగులు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. గార్గేయపురం శివార్లలో టిడిపి





హయాంలో చెక్ డ్యామ్ నిర్మాణం ద్వారా టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన సరస్సు వద్ద యువనేత సెల్ఫీ దిగారు. అడుగడుగునా యువనేతను చూసేందుకు మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు సైతం పోటీపడ్డారు. పార్టీ కార్యకర్తలు గజమాలలతో యువనేతను సత్కరించారు. జి.తాండ్రపాడు గ్రామస్తులు యువనేతకు వినతిపత్రం సమర్పిస్తూ తమ గ్రామంలో పురాతన కాలంలో సువిశాలమైన చెరువును ఎమ్మెల్యే బినామీలు



పూడ్చివేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. కోడుమూరు పాదయాత్రలో యువనేతకు సంఘీభావంగా పలువురు ప్రముఖులు పాదయాత్రలో పాల్గొన్నారు. బాలకృష్ణ చిన్నకుమార్తె తేజస్విని, చిన్నల్లుడు భరత్, మాజీమంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, భూమా అఖిలప్రియ, ఆలూరు నియోజకవర్గ ఇన్ చార్జి కోట్ల సుజాతమ్మ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, సత్తెనపల్లి పార్టీ నాయకుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావు తదితరులు లోకేష్ కు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. 94వరోజు





యువనేత 10.5 కిలోమీటర్ల దూరం నడిచారు. యువగళం పాదయాత్ర ఇప్పటివరకు 1189 కిలోమీటర్లు పూర్తయింది.

**యువగళం పాదయాత్రలో వ్యక్తమైన సమస్యలు:**





**అర్హత సాధించినా ఉద్యోగం ఇవ్వలేదు**

-నరేష్, దివ్యాంగుడు, మిలటరీ కాలనీ.

మిలటరీ కాలనీకి చెందిన నేను దివ్యాంగుడిని. నాది 2013లో డిగ్రీ పూర్తి అయింది. పెన్షన్ వస్తున్నా అది నా అవసరాలకు సరిపోక ఇబ్బందులు పడుతున్నా. ఈ ప్రభుత్వంలో వదిలిన సచివాలయం ఉద్యోగాల్లో అర్హత సాధించా. కానీ నాకు ఉద్యోగం ఇవ్వలేదు. వాళ్లకు నచ్చిన వాళ్లకు ఇస్తున్నారు. నేను బీసీనే... కానీ బీసీలలోనే నాకంటే తక్కువ మార్కులు వచ్చిన వ్యక్తికి ఉద్యోగం వచ్చింది. నేను దివ్యాంగుడినని పక్కనబెట్టేసారు. నా కోటాలో ఉద్యోగం రావాల్సి ఉన్నా రాలేదు.

**ట్రాక్టర్ కు కిరాయిలు లేవు**

-డి.మధు, తాండ్రపాడు

ఎస్సీ కార్పొరేషన్ లో మా అమ్మ పేరు మీద గతంలో ట్రాక్టర్ వచ్చింది. నా భార్య పేరు మీద లక్ష రూపాయలు హౌసింగ్ లోన్ లోన్ వచ్చింది. మా అన్న ఆటో కొనుక్కునేందుకు లక్ష రూపాయలు సబ్సిడీ వచ్చింది. టిడిపి హయాంలో మేము అత్యధికంగా లబ్ధి పొందాం. చంద్రబాబు ఇచ్చిన ట్రాక్టర్ తోనే గతంలో ఇసుక బాడుగలకు పెట్టేవాళ్ళం. అన్ని ఖర్చులు పోను రోజూ రూ.2.000 దాకా మిగిలేవి. కానీ ఇప్పుడు ఇక్కడ ఎమ్మెల్యే టిప్పర్లు మాత్రమే నడుపుకుంటున్నారు. ట్రాక్టర్లకు పని ఉండటం లేదు. ఎవరన్నా ట్రాక్టర్లను బాడుగకు ఇసుక తోలుకునేందుకు పిలిస్తే బాడికి తోలే వాళ్ళను బెదిరిస్తున్నారు. టిప్పర్లతో మాత్రమే ఇసుక తోలుకోవాలంట.

**పట్టాలిచ్చారు...స్థలం చూపించలేదు!**

-అయ్యస్వాములు, గొందిపల్లి

మా గ్రామంలోనే నాకు సెంటు పట్టాలో భాగంగా ఇంటి స్థలం ఇచ్చామని వాలంటీర్లు వచ్చి బుక్కులు ఇచ్చారు. కానీ ఆ సెంటు స్థలం ఎక్కడ ఉందో చూపించమంటే మాత్రం ఏడాది నుంచి చూపించడం లేదు. స్థలం చూపించినప్పుడు నా పేరు బుక్ లో ఎందుకు అని ప్రశ్నించా. నాకే కాదు మా గ్రామంలో ఉన్న అందరికీ ఇదే జరిగింది. ఏడాది నుంచి అడుగుతానే ఉన్నాం కానీ పట్టించుకోలేదు

**లక్షన్నర బిల్లులు ఆగిపోయాయి**

-రాజేష్, గూడూరు.

ప్రభుత్వం నిర్మించే చిన్న వాటర్ ట్యాంకులు, బ్రిడ్జి, చప్టాలకు మేము సెంట్రింగ్ సరఫరా చేస్తాము. సెంట్రింగ్



పెట్టినందుకుగాను ప్రభుత్వం నుంచి లక్షన్నర రావాలి. నాలుగు నెలలుగా పెండింగ్ పడిన బిల్లులు ఇవ్వలేదు. మా వద్దకు పనికి వచ్చే మేస్త్రీలు, కూలీలు మాపై ఒత్తిడి తెస్తుంటే అప్పు తెచ్చి చెల్లించాం. మాలాంటి చిన్నాచిదితకా వాళ్లకు కూడా బిల్లులు ఇవ్వకుంటే పనులు చేయడం కష్టం అవుతుంది.



చైతన్యరథం

# అంబేద్కర్ విదేశీవిద్య, స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభిస్తాం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి అంబేద్కర్ విదేశీవిద్య, స్టడీ సర్కిల్స్ ను తిరిగి ప్రారంభిస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో సందర్భంగా మంగళవారం కోడుమూరు నియోజకవర్గం వెంకయ్యపల్లి దళితులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. వైసీపీ ప్రభుత్వంలో సబ్సిడీలోన్లు నిలిపేశారు. సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం దారి మళ్లించింది. గతంలో ఎన్ఎస్ఎఫ్ డిసి పథకం కింద దళితులకు వాహనాలు ఇచ్చేవారు. ఇప్పుడు నిలిపివేశారు. బ్యాంకు లింకేజీ లోన్లు నిలిపేశారు. చిరు వ్యాపారులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడంలేదు. రైతులకు డ్రిప్ పరికరాలు ఇవ్వడంలేదు. బోర్లు వేయడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం



చేయండి. అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ఎస్సీలకు సంక్షేమం, రక్షణ రెండూ కరువయ్యాయి. గత నాలుగేళ్లలో రూ.28,147కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించిన దళితద్రోహి జగన్ రెడ్డి. దళితులను వైసీపీ నాయకులు చంపి డోర్ డెలివరీ చేసిన వారికి వైసీపీ నాయకులు సన్మానాలు, పాలాభిషేకాలు చేస్తున్నారు. దళితులపైనే అట్రాసిటీ కేసులు పెడుతున్న దుర్మార్గపు పాలన జగన్‌ది. గత టిడిపి ప్రభుత్వం దళితులకోసం అమలుచేసిన 27సంక్షేమ పథకాలను జగన్ రద్దుచేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక గతంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. ఎస్సీలపై తప్పుడుకేసులు పెట్టి వేధించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎస్సీ రైతులకు గతంలో మాదిరి పూర్తి సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందజేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



# రహదారుల పునర్నిర్మాణం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక పాడైపోయిన రోడ్లను పునర్నిర్మిస్తాం. అవసరమున చోట ఎల్ ఇడి లైట్లు ఏర్పాటు చేస్తాం. నిలిచిపోయిన డ్రైనేజ్ పనులను పూర్తిచేస్తాం అని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కోడుమూరు నియోజకవర్గం నూతిరెడ్డిపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన రోడ్లను వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది. రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గత ప్రభుత్వంలో వేసిన వీధిలైట్లు పాడైపోయాయి. కొత్త లైట్లు వేయడం లేదు.

గ్రామంలోని డ్రైనేజీలు నిర్మాణ దశలోనే నిలిచిపోయాయి. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగునీరు, వర్షపు నీరు ఇళ్లల్లోకి వస్తున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి. అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక గ్రామీణాభివృద్ధిని గాలికొదిలేశాడు. టిడిపి హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 30లక్షల వీధి దీపాలు వేశాం. నేడు పంచాయితీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కు కూడా డబ్బులేని దుస్థితి కల్పించాడు అని ఆవేదన వ్యక్తం చేశారు.

# అధికారంలోకి రాగానే పంచాయతీల బలోపేతం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే గ్రామపంచాయితీలకు నిధులు, అధికారాలు ఇచ్చి బలోపేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్డించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం కోడుమూరు నియోజకవర్గం పూడూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి. రోడ్లు సరిగా లేకపోవడంతో అంబులెన్సు కూడా వచ్చే పరిస్థితి లేదు. రైతులకు సబ్సిడీలు అందడం లేదు. గ్రామంలోని పాఠశాలల్లో టీచర్ల కొరత ఉంది. వీధి దీపాలు చెడిపోతే పట్టించుకునేవారు లేరు. మా గ్రామానికి బస్సు సౌకర్యం, వైద్య సదుపాయం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి. అనివ్ ఆరు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను నిర్వీర్యం చేశారు. పంచాయతీలకు సంబంధించిన రూ.8,600కోట్లను జగన్మోహన్ రెడ్డి దొంగిలించారు.పంచాయితీ సర్పంచ్ లు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు కల్పించారు. పాడైపోయిన రోడ్లపై కనీసం తట్ట మట్టిపోసే దిక్కులేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక మళ్లీ గ్రామాలను అభివృద్ధి బాట పట్టిస్తాం. గ్రామాల్లో మౌలిక సదుపయాలకు పెద్దపీట వేస్తాం అని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# అన్ని నియోజకవర్గాల్లో నీరా కేఫ్‌లు

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే అన్ని నియోజకవర్గాల్లో నీరా కేఫ్ లు ఏర్పాటుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం కోడుమూరు నియోజకవర్గం నందనపల్లి ఈడిగ సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 1997లో గీత కార్మికుల ఉపకులాలన్నింటినీ ఒకటిగా చేస్తూ జిఓ నెం.16ను విడుదలచేశారు. మా ఐదు ఉపకులాలకు ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. గీత కార్మికుల కార్పొరేషన్ కు రూ.100కోట్లు కేటాయించాలి. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు రూ.20లక్షలు పరిహారం ఇవ్వాలి. మద్యం దుకాణాల్లో గీత కార్మికులకు 30శాతం కేటాయించాలి. ఈత, తాటి, కర్జూర మొక్కలు ఇచ్చి ఉచితంగా బోర్లు ఏర్పాటుచేయాలి. టీఎఫ్ టీ లైసెన్సులు మంజూరు చేయాలి. నీరా కేఫ్ లు ఏర్పాటుచేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కులాల మధ్య గొడవలు సృష్టించి చలికాచుకోవడం జగన్మోహన్ రెడ్డి నైజం. విధులు, నిధులు లేని కార్పొరేషన్లతో బీసీలను జగన్ మోసం చేశాడు. ఆదరణ పథకం రద్దు చేసి బీసీలకు తీరని ద్రోహం చేశాడు. టిడిపి అధికారంలోకి వచ్చాక గీతకార్మికులకు ఉపాధి హామిని అనుసంధానం చేస్తాం. మద్యం షాపుల్లో గీత కార్మికులకు రిజర్వేషన్ అమలుచేస్తాం. గౌడ, ఈడిగ ఉపకులాల మధ్య అంతరాన్ని తొలగించి ఏకతాటిపైకి తెస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# మైనారిటీ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పించి, మైనారిటీల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం కోడుమూరు నియోజకవర్గం గార్గేయపురం గ్రామ ముస్లింలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. ముస్లింలకు శ్మశానవాటిక చాలా పవిత్రమైనది. మా గ్రామంలో మైనారిటీల ఖబరస్థాన్ పరిస్థితి దుర్భరంగా ఉంది. గుంతలు, రాళ్లు, ముళ్లపొదలు, పందుల సంచారంతో ఇబ్బందులు పడుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక ఖబరస్థాన్ ను బాగుచేయించి, ప్రహరీ నిర్మించాలి. శ్మశానవాటిక ఈనాం భూముల్లో ఉంది. దాన్ని ఆన్ లైన్లో నమోదు చేసి, కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి. అని వారు కోరారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనారిటీల ఆస్తులకు రక్షణ కరువైంది. శ్మశానాలను సైతం వదలకుండా వైసిపి నేతలు కబ్జా చేస్తున్నారు. ఖబరస్థాన్ లకు ప్రహరీగోడలు నిర్మించి, రక్షణ కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.

# సంకల్పమే ఆయుధంగా ..

(మొదటి పేజీ తరువాయి)
మారింది. ధాన్య భాండాగారంగా, అన్నపూర్ణగా పేరొందిన గోదావరి జిల్లాలలో అన్నదాతలు అకాల వర్షాలకు సర్వం కోల్పోయి అలో లక్ష్మణా అంటూ అలమటిస్తున్నారు. వారిని ఆదుకోవలసిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో వారంతా దిక్కుతోచని స్థితిలో కి వెళ్ళిపోయారు. ఈ స్థితిలో అధికారం లేకపోయినా చంద్రబాబు వారికి బాసటగా నిలిచారు. వారి కష్టాలలో పాలుపంచుకుని, వారి మధ్యనే వుండి వారి గొంతుక వినిపించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా తల్లడిల్లిన రైతాంగాన్ని దళారులు ఏవిధంగా దోచుకుంటున్నదీ బాహ్య ప్రపంచానికి తెలియజేశారు. ప్రభుత్వం చేస్తున్న దగాను కళ్ళ ముందు సాక్షాత్కరింప చేశారు. రైతన్నల కష్టాలు చూసి చలించి పోయిన చంద్రబాబు ప్రభుత్వానికి 72 గంటల అల్టిమేటం ఇచ్చారు. దీంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. ప్రభుత్వ యంత్రాంగం సైతం ఆఘమేఘాల మీద అన్నదాత ముంగిటకు వచ్చింది. ప్రజలకు సేవ చేయాలి అన్న చిత్తశుద్ధి, పట్టుదల వుంటే వారిని ఏవిధంగా ఆదుకోవచ్చో చంద్రబాబు ఆచరణాత్మకంగా చూపించారు.
అదేవిధంగా నారా లోకేష్ రేయనక, పగలనక, ఎండనక, వాననక ఊరూ వాడా కలియ దిరుగుతూ ప్రజలలో ఒకరుగా కలిసి పోయారు. కుల,మత, వర్గ, వయో, లింగ భేదాలు తో నిమిత్తం లేకుండా లోకేష్ అందరి వాడయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అక్కడికక్కడే నిర్దిష్ట హామీలు ఇస్తూ ముందుకు సాగుతున్నారు. శాశ్వత ప్రయోజనాన్ని చేకూర్చే హామీలు ఇవ్వటమే గాక, దానికి గుర్తుగా శిలాఫలకాలు సైతం ఆవిష్కరిస్తూ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. దీంతో పాటు ప్రతి నియోజకవర్గంలోనూ అక్కడి నాయకుల అవినీతి బాగోతాన్ని ఎండగడుతూ ఆధారాలు సైతం బహిర్గతం చేస్తున్నారు. దమ్ముంటే చర్చకు రావాలి అంటూ సవాళ్లు విసురుతున్నారు. లోకేష్ సవాళ్లకు జవాబు చెప్పే పరిస్థితి లేకపోవటంతో అవినీతి తిమింగలాలు కిమ్మనకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నాయి. అంతేగాక టీడీపీ అధికారంలో వున్నప్పుడు చేసిన అభివృద్ధిని ప్రతి చోటా చూపుతూ, అటువంటి పని మీరేదైనా చేశారా? అంటూ పాలకపక్షానికి సెల్ఫీ ఛాలెంజ్ లు విసురుతున్నారు. లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్ లను చంద్రబాబుతో సహా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వానికి సవాళ్లు విసరనారంభించాయి. చంద్రబాబు, లోకేష్ లు ఎక్కడకు వెళ్ళినా జనసునామీ నే కానవస్తున్నది. తమను కష్టాల కడలి నుంచి బయట పడవేయగలరన్న నమ్మకం సామాన్య ప్రజానీకంలో రోజురోజుకూ ప్రబలుతోంది.


చంద్రబాబు, లోకేష్ ల సంకల్ప బలమే ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు దోహదపడుతుంది అనటంలో సందేహం లేదు.

# చేతగాని సిఎం తక్షణమే తప్పుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)
సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. అకాలవర్షాలకు సర్వంకోల్పోయిన రైతులు విలపిస్తుంటే, ముఖ్యమంత్రి నీరోచక్రవర్తిలా తనకే మీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాడని, ధాన్యం మొలకెత్తి, మిర్చి నీళ్లపాలై, ఇతరపంటలు పొలా ల్లోనే కుళ్లి మగ్గిపోతుంటే, మంత్రులు ప్రతిపక్ష నేతల్ని తిడుతూ కాలక్షేపం చేస్తున్నారని, అధికార యంత్రాంగం రైతుల ముఖంకూడా చూడకుండా నిద్రపోతోందని కన్నా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటేచాలు, తనకు రావాల్సిన ఆదాయం వస్తుందన్నట్టుగా వ్యవహరిస్తున్న జగన్ కు రైతులబాధలు పట్టడంలేదు. కేవలం తనకు వచ్చేఆదాయం పోతుందనే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని వీడటంలేదని ఆరోపించారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో రైతుల్ని అధికారులతో కుమ్మక్కై ఎలాదోచుకుంటున్నారో ముఖ్యమంత్రి తెలుసుకోవాలి. 75కిలోల ధాన్యం బస్తాకు ఒకచోట 5కేజీలు, మరోచోట 12కేజీలు అదనంగా ధాన్యం ఇవ్వాలని మిల్లర్లు డిమాండ్ చేస్తు న్నారు. కొన్నిచోట్ల మిల్లర్లను అడ్డంపెట్టుకొని ప్రభుత్వమే బస్తాకు రూ.100నుంచి రూ.200 లు అనధికారికంగా వసూలుచేస్తోంది. లారీధాన్యానికి కొన్నిచోట్ల మిల్లర్లు రూ.10వేలనుంచి రూ.20వేలవరకు రైతులనుంచి దండుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో ఈ విధంగా రైతులకష్టాన్ని అప్పనంగా దోచుకుంటున్నాకూడా ప్రభుత్వంలో చలనంలేదు. పాలకుల్లో స్పందన లేదు. రైతుభరోసా కేంద్రాలు రైతు భక్షకకేంద్రాలుగా మారాయి అని కన్నా ఆరోపించారు. ధాన్యాన్ని రైతులు ఆ కేంద్రాలకు తీసుకెళ్తే వారు ఎక్కడో దూరంగా మిల్లులకు తీసుకెళ్లమని రైతులకు సూచిస్తూ, వారిపై అదనంగా రవాణాఛార్జీల భారం వేస్తున్నారు. అకాలవర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతుల్ని ఈ విధంగా వివిధపద్ధతుల్లో మిల్లరు అధికారయంత్రాంగం దోచుకోవడం సరైందికాదు. రైతుల్ని దోచుకుంటున్నవారిని కఠినంగా శిక్షించి, వారికి రవాణాఛార్జీలతో సహా ప్రభుత్వమే సొమ్ము చెల్లించాలన్నారు. రైతుల కష్టానికి, నష్టానికి జగన్ ఏవిధంగా న్యాయంచేస్తాడో సమాధానంచెప్పాలి అని కన్నా డిమాండ్ చేశారు. మిరపరైతుల్ని ఆదుకోవడానికి జగన్మోహన్ రెడ్డి ఈ 4ఏళ్లలో ఒక్కరైతుకి ఒక్కటార్పాలిన్ ఇచ్చిందిలేదు. ఒక్కరైతుకి కూడా జగన్ ఒక చిన్న పవర్ స్ప్రేయర్ ఇచ్చిందిలేదు. నానాకష్టా లుపడి మిరపసాగు చేసిన రైతులకు అకాలవర్షాలు కన్నీళ్లే మిగిల్చాయి. పంటచేతికొచ్చే సమయానికి వానలు పడటంతో



చాలాప్రాంతాల్లో కల్లాల్లోనే మిర్చి తడిసిపోయింది. అదే విధంగా మొక్కజొన్న, జొన్నఇతర అపరాలపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మామిడి చేతికి వచ్చేసమయానికి నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చాలాప్రాంతాల్లో మామి డి, బొప్పాయి, పసుపు వంటిపంటలు బాగాదెబ్బతిన్నాయి. రైతులనష్టానికి, కష్టానికి జగన్ ఏ విధంగా న్యాయంచేస్తాడని ప్రశ్నిస్తున్నాం. రైతులకన్నీళ్లకు ముఖ్యమంత్రే బాధ్యత తీసుకో వాలి. జగన్మోహన్ రెడ్డి రైతులతాలూకా పంటలబీమాసొమ్ము సకాలంలో చెల్లించకపోవడమే నేడు రైతులకన్నీళ్లకు ప్రధానకారణం అని కన్నా పేర్కొన్నారు.

**ఆ నిధి ఏమైంది?**

రూ.3వేలకోట్ల ధరలస్థిరీకరణ నిధి, రూ.2వేలకోట్ల ప్రకృతి విపత్తులసహాయ నిధి ఏమైందో ముఖ్యమంత్రి రైతులకు చెప్పాలి అని కన్నా డిమాండ్ చేశారు. రూ.3వేలకోట్లతో ధరలస్థిరీకరణ నిధి ఏర్పాటుచేస్తానన్న తనహామీ ఏమైందో కూడా జగన్ రైతాంగానికి సమాధానంచెప్పాలి. ప్రకృతివిపత్తులు వచ్చి రైతుల నష్టపోయినప్పుడు వారిని ఆదుకునేందుకు ఏటా రూ.2వేలకోట్లతో విపత్తులసహాయనిధి ఏర్పాటుచేసి, అన్నదాతల్ని ఆదుకుంటానని జగన్ తనపార్టీ మేనిఫెస్టోలో చెప్పాడు. ఆ హామీ ఏమైందని ఆయన్ని ప్రశ్ని స్తున్నాం. రైతురోడ్డునపడినా కూడా ముఖ్యమంత్రికి తనహామీలు, వాగ్దానాలు గుర్తురాకపోవ డం బాధాకరం. గతంలో రైతుబంధు పథకంకింద రైతులుపండించిన ఉత్పత్తుల్ని మార్కెట్ యార్డ్ ల్లో నిల్వచేసుకునే సదుపాయం ఉండేది. ఆవిధంగా నిల్వచేసుకొని, మంచిధర వచ్చినప్పుడు వారు తమఉత్పత్తుల్ని అమ్ముకునేవారు. రైతులకు ఎంతగానో ఉపయోగపడే ఆ పథకాన్ని జగన్ ఎత్తేశాడు. నేడు రాష్ట్రంలో రైతు పూర్తిగా నష్టపోవడానికి నూటికినూరు శాతం జగన్మోహన్ రెడ్డే కారణమని కన్నా ధ్వజమెత్తారు.

**చంద్రబాబు పర్యటించాకే ....**

"టీడీపీఅధినేత చంద్రబాబుగారు గోదావరి జిల్లాల్లో వరిరైతులవద్దకు వెళ్లి, వారికష్టసుఖాలు తెలుసుకున్నారు. ఆయనపర్యటనలో రైతుల్ని ఆదుకోలేని ప్రభుత్వడొల్లతనం, జగన్మోహన్ రెడ్డి చేతగానితనం మరోసారి బట్టబయలయ్యాయి. చంద్రబాబుగారు రైతులవద్దకు వెళ్లకుండా ఉంటే, అసలు ఈముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు కనీసం నోటిమాటగాకూడా రైతుల ప్రస్తావనచేసేవారు కాదు. ఏంచేసినా చేయకపోయినా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే చాలు ఆదాయం అదేవస్తుంది అన్నట్లుగా జగన్ వ్యవహరిస్తున్నాడు." అని కన్నా తీవ్రస్థాయిలో విమర్శించారు.

**టిడిపి డిమాండ్ లు ..**

రాష్ట్రప్రభుత్వానికి టీడీపీ తరపున చేస్తున్న డిమాండ్ లను కన్నా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.
1. ధాన్యం కొనుగోళ్లలో తేమపేరుతో 75కిలోల ధాన్యంబస్తాకు 5 నుంది 12కిలోల ధాన్యా న్ని అదనంగా సేకరిస్తున్నారు. ఆ విధంగా సేకరిస్తున్న ధాన్యాన్ని ప్రభుత్వమే తిరిగి రైతుకు ఇప్పించాలి.
2. మిల్లరు లారీ ధాన్యానికి వసూలుచేస్తున్న రూ.10వేలనుంచి రూ.20వేల సొమ్మును వసూలుచేయకుండా చూడాలి. ఇప్పటికే వసూలుచేసినసొమ్మును ప్రభుత్వం తిరిగి రైతులకు చెల్లించాలి.
3. రాష్ట్రంలోని ప్రతిధాన్యం గింజను ప్రభుత్వమే గిట్టుబాటుధరకు కొనాలి.
4. అపరాల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు, వాణిజ్యపంటల రైతులకు ఎకరాకు రూ.50వేలపరిహారం ఇవ్వాలి.
5. పంటల్ని కాపాడుకునేక్రమంలో పిడుగుపాటుకుగురై, ఇతరత్రాకారణాలతో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాల్ని ఆదుకోవాలి. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల పరి హారంఇవ్వాలి.
6. తమకష్టం చెప్పుకోవడానికి వెళ్లిన రైతుల్ని ఎర్రిపప్ప అని తూలనాడిన మంత్రిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలి. మంత్రి రైతుల్ని అవమానించినందుకు నైతికబా ధ్యత వహిస్తూ, ముఖ్యమంత్రి అన్నదాతలకు క్షమాపణ చెప్పాలి.కష్టకాలంలో ఉన్న రైతాంగాన్ని ముఖ్యమంత్రి తక్షణమే ఆదుకోవాలి. ఆయనకు ఆ పని చేయడం చేతగాకుంటే, వెంటనే పదవినుంచి తప్పుకుంటే, తెలుగుదేశంపార్టీ అన్నదాత లకు న్యాయంచేస్తుంది. అని కన్నా స్పష్టంచేశారు.

చైతన్యరథం

# తాండ్రపాడు చెరువు ఆక్రమణలపై విచారణ జరిపిస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే చారిత్రక ప్రాధాన్యత కలిగిన తాండ్రపాడు చెరువు ఆక్రమణలపై విచారణ జరిపించి. భూములను స్వాధీనం చేసుకొని తిరిగి చెరువును ఏర్పాటుచేస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం కోడుమూరు నియోజకవర్గం బి.తాండ్రపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. గ్రామంలో గంగమ్మ చెరువు కబ్జాకు గురైంది. గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్లతోపాటు. మంజూరైన ఇళ్ల పట్టాలను కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వ. ప్రైవేట్ భూముల్లో అక్రమ గ్రావెల్ తవ్వకాలు ఎక్కువయ్యాయి. ఎమ్మెల్యే అనుచరుల కబ్జాలు, అక్రమ గ్రావెల్ తవ్వకాలను అడ్డుకోవాలి. గత ప్రభుత్వంలో మంజూరైన రోడ్డు విస్తరణ పనులు నిలిపివేశారు. ట్రాఫిక్ జామ్ అయి ప్రమాదాలు సంభవిస్తున్నాయి అని వారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. దాదాపు రూ.500 కోట్ల విలువైన బి.తాండ్రపాడు చెరువును వైసిపి భూమాఫియా ఆక్రమించి రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి దోచుకుంటోంది. టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లకు రంగులు వేసుకొని. లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక సెంటుపట్టా పేరుతో రూ.7వేలకోట్లు దోచుకున్నారు. వైసిపి మాఫియాల కారణంగా కొండలు, గుట్టలు, చెరువులు మాయమవుతున్నాయి. కోడుమూరు ఎమ్మెల్యే, షాడో ఎమ్మెల్యేల అవినీతిని బాగోతాన్ని బయటకుతీసి ప్రజాకోర్టులో దోషులుగా నిలబెడతాం. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# రోడ్లు, డ్రెయినేజి సమస్యలు పరిష్కరిస్తాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక రోడ్లు, డ్రైనేజి వంటి సమస్యలను పరిష్కరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం  గార్గేయపురం గ్రామస్తులు నారా లోకేష్ ను కలసి సమస్యలపై విన్నవించారు. మా గ్రామంలో డ్రైనేజీలు సమస్య అధికంగా ఉంది. సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం లేదు. మురుగునీరు ఇళ్లలోకి వస్తోంది. దోమల బెడద అధికంగా ఉంది. వీధి దీపాలు చెడిపోవడంతో రాత్రిపూట తిరగడం ఇబ్బందిగా ఉంది. వైసీపీ నాయకులు ఎవరూ మా సమస్యల్ని పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ అండో కో కు దోచుకోవడం, దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ గ్రామాల అభివృద్ధిపై లేదు.వైసీపీ పాలనలో గ్రామీణాభివృద్ధి కుంటుపడింది. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారు. వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికీ నీటి కుళాయి ఇచ్చి, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



# మైనారిటీ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పించి, మైనారిటీల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం కోడుమూరు నియోజకవర్గం గార్గేయపురం గ్రామ ముస్లింలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. ముస్లింలకు శ్మశానవాటిక చాలా పవిత్రమైనది. మా గ్రామంలో మైనారిటీల ఖబరస్థాన్ పరిస్థితి దుర్భరంగా ఉంది. గుంతలు, రాళ్లు, ముళ్లపొదలు, పందుల సంచారంతో ఇబ్బందులు పడుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక ఖబరస్థాన్ ను బాగుచేయించి. ప్రహరీ నిర్మించాలి. శ్మశానవాటిక ఈనాం భూముల్లో ఉంది. దాన్ని ఆన్ లైన్లో నమోదు చేసి, కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి. అని వారు కోరారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనారిటీల ఆస్తులకు రక్షణ కరువైంది. శ్మశానాలను సైతం వదలకుండా వైసిపి నేతలు కబ్జా చేస్తున్నారు. ఖబరస్థాన్ లకు ప్రహరీగోడలు నిర్మించి, రక్షణ కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.





చైతన్యరథం

# 'జగనన్నకు చెబుదాం' ఉత్తుత్తి కార్యక్రమం

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

జగనన్నకు చెబుదాం కార్యక్రమం షో కార్యక్రమం. అంతా ఉత్తుత్తికే.
జగనన్నకు చెబుదామని చాలాసమస్యల్ని కాగితంపై రాసుకొచ్చాను. 23ఫోన్లతో 1902 టోల్ ఫ్రీ నంబర్ కు ట్రైచేశాను. టెక్నికల్ ప్రాబ్లెమ్ అని చెప్పి తప్పించుకుంటున్నారు.
ఇది ఒక షో కార్యక్రమం తప్పితే, ప్రజలకు ఉపయోగపడేదికాదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రభుత్వం తరుపున మీకు ఏమి ఇబ్బందులుకలిగినా, మీకు రావాల్సిన రాయితీలు రాకపోయి నా, 1902 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు. ఇక్కడ ఈ సమావేశంలో నాతోపాటు 20 మంది అదే నంబర్ కు డయల్ చేశారు. వారితోపాటు నేను కూడా నావద్ద ఉన్న 2 ల్యాండ్ ఫోన్లు, సెల్ ఫోన్ తో జగనన్నకు చెబుదామని ప్రభుత్వం ఇచ్చిన నంబర్లకు ఫోన్ చేశాను. ఒక నంబర్మాత్రమే దొరికింది. దానిలో మాట్లాడే ఆమె, మీరు లైన్లో వేచిఉండండి.. మా ప్రతినిధులు వస్తారని పదేపదే చెబుతోంది.
ఆమెచెప్పినవిధంగా నేను వేచిఉన్నాను. మీతో మాట్లాడుతూనే చాలాసేపు వేచిఉన్నాను. నా ఉబలాటం రాష్ట్రంలో ఉన్న చాలాసమస్యల్ని జగనన్న కు చెబుదామని. ఎందుకంటే చెప్పినవెంటనే ఆయన వాటిని ఫటాఫట్ పరిష్క రిస్తారు అని సమస్యల లిస్ట్ కూడా రాసుకొచ్చాను. ఆయనే కదా అన్నారు.. నాకుచెప్పండి.. ఫంఫట్ చేస్తానని. 1902 నంబర్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎంగేజ్ వస్తూనేఉంది. ఫోన్లో మాట్లాడేదంతా రికార్డెడ్ అని తెలుసు. కానీ ప్రజలకు వాస్తవం తెలియాలనే నాప్రయత్న మంతా! జగనన్నకు చెబుదామని చాలా సమస్యలు రాసుకొచ్చాను. 4ఏళ్లనుంచి ముఖ్యమంత్రిగా ఉండికూడా, జగనన్న భర్తీచేయని 50వేల ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులభర్తీ గురించి, కోడికత్తి శీను వ్యవహారం గురించి, 27 దళితసంక్షేమపథకాలు రద్దుచేయడం గురించి, విదేశీవిద్య పథ కానికి అంబేద్కర్ పేరు తీసేసి, మీపేరు ఎందుకుపెట్టుకున్నారనే దానిగురించి, దళితుల చెందిన 12వేలఎకరాల అసైన్డ్ భూముల్ని లాక్కోవడంగురించి, ఇలా చాలాసమస్యల్ని జగన న్నకు చెబుదామని అనుకున్నాను. జగనన్న ఇదివరకు అవినీతిపై ఫిర్యాదుచేయాలని 14400 నంబర్ ఇస్తే, దానికి ఫోన్ చేసి ఫిర్యాదుచేస్తే, ఏమీలేదు. అప్పుడుకూడా చాలా కంప్లైంట్స్ చేశాను. అవినీతిపై ఈ ప్రభుత్వం ఫిర్యాదుచేయమనడం ఏమిటి? ఈ ప్రభుత్వమే అవినీతిప్రభుత్వం. ప్రభుత్వాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రిగారిపైనే ఛార్జ్ షీట్లు, సీబీఐ దర్యాప్తు, ఛీటింగ్ వంటికేసులున్నాయి. ఆయనపైనే ఉంటే అవినీతిగురించి ఎవరికి చెప్పాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం అంతాఒట్టిదే. ఇవన్నీకూడా అవినాశ్ రెడ్డి రేపోమాపో అరెస్ట్ కాబోతున్నాడు..దాన్నుంచి తప్పించడకోసం. రాష్ట్రప్రజలందరికీ కూడా ఈప్రభుత్వం అవినీతిమయం, అప్రజాస్వామికం, రాజ్యాంగవ్యతిరేకం, ప్రజాహితం కాదు అని తెలిసిపోయిం ది. ప్రజల్లో వ్యతిరేకతవచ్చింది. చంద్రబాబుగారు ఎక్కడికివెళ్లినాకూడా జనం తండోతండాలు గా వేలాదిగా తరలివస్తున్నారు. మరోపక్క రైతాంగం పండించిన పంటలు కోల్పోతే వారిని పట్టించుకున్న నాథుడులేడు.
దళితవర్గాలకు చాలాసమస్యలున్నాయి. వాటిపై ప్రభుత్వం నుంచి సమాధానంలేదు. 50వేల బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగాఉంటే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కపోస్ట్ కూడా ఫిలప్ చేసిందిలేదు. దానిగురించి జగనన్నకు చెబుదామని అనుకున్నాను. టీచర్స్ చాలా గౌరవప్రదమైన వృత్తి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒకసందర్భంలో మాట్లాడుతూ, ఉపరాష్ట్రపతిగా పనిచేసినప్పుడు కలిగిన ఆనందంకంటే, ప్రొఫెసర్ గా ఆంధ్రయూనివర్శిటీలో పనిచేసినప్పుడు కలిగిన ఆనందమే ఎక్కువ. ఎందుకంటే టీచింగ్ ప్రొఫెషన్ గౌరవప్రదమైన ఉద్యోగం అనిచెప్పారు. అటువంటి టీచర్స్ ను సారాకొట్లవద్ద కాపలాపెట్టిన దుర్భరమైన, నీ చమైనప్రభుత్వం మీది. టీచర్లను సారా దుకాణాల వద్దఎందుకు పెట్టారని జగనన్నను అడుగు దామని అనుకున్నాను. డాక్టర్ సుదాకర్ నుంచి డాక్టర్ అచ్చెన్నవరకు ఏమైపోయారు. ఆయా ఉదంతాల్లో నమోదైన కేసులపై జగనన్నను అడుగుదామని అనుకున్నాను. దళితులమీద ఎస్సీఎస్టీకేసులు పెట్టినవింతప్రభుత్వం మీది. ఏ ఫన్నీ గవర్నమెంట్. అది చెబుదామని అనుకున్నాను. పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్ స్పెక్టర్ దగ్గరుండి దళితయువకుడికి గుండుకొట్టిస్తే, ఇసుకమాఫియాకు చెందిన కృష్ణమూర్తిఇంతవరకు అరెస్ట్ కాలేదు. దాని గురించి చెబుదామనుకున్నాను. బాబాయ్ హత్యకేసు ఎంతవరకు వచ్చింది జగనన్నా..నీకు చెబుదామనుకున్నా, మీచెల్లిడాక్టర్ సునీత ఎక్కడుందన్నా అని, జాబ్ క్యాలెండర్ అని 4ఏళ్లనుంచి చెబుతున్నారు అది ఏమైంది అన్నా? దళితయువకుల్ని విదేశాలకుపంపిస్తాం అన్నారుఏదన్నా? చంద్రబాబు ఉన్నప్పుడు ఎంతమంది వెళ్లారు, ఎన్నికుటుంబాలు స్థిరపడినాయి.. మీరుఎన్నికుటుంబాలను స్థిరపరిచారు అన్నా అని జగనన్నను అడుగు దామనుకున్నా, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎక్కడుందన్నా? దానిగురించి జగనన్నకు చెబుదామనుకున్నా, కార్పొరేషన్ఉంటే ఎంతమందికి లోన్లుఇచ్చారన్నా అని అడుగుదా మనుకున్నా, మాలకార్పొరేషన్, మాదిగ కార్పొరేషన్, రెల్లి కార్పొరేషన్, ఏదో సామెత చెప్పినట్టు ఏమీలేనిదానికి ఎందుకన్నీఇవండి? ఏకార్పొరేషన్ నుంచి ఎన్నికోట్ల రూపాయలు ఎంతమందిదళితులకు మీరు రుణాలరూపేణా ఇచ్చారోచెప్పగలరా? ఇది కూడా జగనన్నతో చెబుదామనుకున్నా, 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో ఫిర్యాదు అందినవెంటనే వైఎస్సార్ఐడీని కేటాయిస్తారంటా! ఇక్కడకూడా వాళ్లనాన్న పేరే. యువర్ సర్వీస్ రిక్వెస్ట్, (వై.ఎస్.ఆర్) అంటా. ఆరోగ్యశ్రీ ఏమైందన్నా...ఏ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ అమలవుతోంది అన్నా అని అడుగుదామనుకున్నా, ఈరకంగా అన్నివర్గాలప్రజల్నిఇబ్బంది పెట్టడానికే. ఇది షో కార్యక్రమం తప్పితే, ప్రజలకు ఉపయోగపడేదికాదు. ఏదైనాసమస్య చెప్పినా కూడా పరిష్కరించే స్థితిలో, తీర్చేస్థితిలో ప్రభుత్వం లేదన్నా, మీదగ్గర ఒక్క రూపాయి కూడా వీటికి ఖర్చుపెట్టే స్థితిలో మీరులేరన్నా, రాష్ట్రప్రజల్ని ఇంకా మభ్యపెట్టకండ న్నా, జీతాలు, పింఛన్లే పూర్తిగా ఇవ్వలేదు మీరు..ఈ సమస్యలు ఎక్కడ పరిష్కరిస్తారు? జగనన్నకు చెబుదాం కార్యక్రమం మాయ కార్యక్రమం.. మశ్చీంద్ర కార్యక్రమం. చెబితే జగనన్న ఏంచేస్తాడు? జీతాలే ఇవ్వలేని జగనన్న ఈసమస్యలు ఎక్కడపరిష్కరిస్తాడు?
రైతులకుపంటనష్టతాలూకా పరిహారమే ఇవ్వనిజగనన్న సమస్యలు ఎక్కడపరిష్కారం చేస్తాడు? బిడ్డలకు ఫీజు రీయిం బర్స్ మెంట్ ఇవ్వలేని జగనన్న ఈసమస్యలు ఎలా పరిష్క రిస్తాడు? ఏతా వాతా ఈ జగన న్నకు చెబుదాం కార్యక్రమం అభూతకల్పన మాత్రమే... అబద్ధపు భ్రమ మాత్రమే. మీ ముం దే చెప్పిన నంబర్ కి 23ఫోన్లద్వారా ట్రైచేశాను. టెక్నికల్ ప్రాబ్లెమ్.. టెక్నికల్ ప్రాబ్లెమ్ తప్ప ఏమీ జరగలేదు.
ఈ కార్యక్రమం వదిలి నిజంగా ప్రజలసమస్యల పరిష్కారందిశలో ముందుకెళ్లాలని, ప్రతిసమ స్య డబ్బుతో ముడిపడిఉందని,ఆర్థికంగా మీ ఖజానాను స్థిరపరుచుకోండి అని చెబుతున్నాం . 9వతేదీ వచ్చినా పెన్షనర్లకు పెన్షన్లు అందకపోతే వృద్ధులు ఎలా బతుకుతారు? భారతదేశం లో ఏరాష్ట్రంకూడా ప్రభుత్వఉద్యోగులకు ఇచ్చే పింఛన్లు, ఈ రకంగా ఆపిన దాఖలాల్లేవు. ఎక్సె ప్ట్ యువర్ గవర్నమెంట్ జగనన్నా, ఈ విషయంకూడా జగనన్నకు చెబుదాం అనుకున్నా, వింటేనా... చెప్పనిస్తేనా? మీ పంథా మార్చుకొని జీతాలు, పెన్షన్లు సకాలంలో వేయండి.
(జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా 1902 టోల్ ఫ్రీ నంబర్ కు వర్ల రామయ్య ఫోన్ చేయగా, అటువైపు నుంచి కాల్ తీసుకున్నవ్యక్తి మాట్లాడారు. జగనన్నకు చెబుదాం కార్యక్ర మంలో మీ కాల్ ని సాంకేతికలోపాలవల్ల పై అధికారులకు తెలియచేయలేకపోతున్నాం అని అతను రామయ్యకు చెప్పారు. దయచేసి క్షమించాలి.. మీకాల్ ను



కొనసాగించలేకపోతున్నా మని అతను చెప్పాడు. రామయ్య జగనన్నకు చెప్పే అవకాశంలేదా అనిప్రశ్నిస్తే, అతను మరికొంతసమయం తర్వాత మీరు ప్రయత్నంచేయండి అన్నాడు. నేను ఎట్లాచెప్పాలి జగన న్నకు అని రామయ్యప్రశ్నించగా, అతను మాతరుపున ఉన్న సాంకేతికకారణాలవల్ల మీ కాల్ ను కొనసాగించలేమని చెప్పాడు. దానిపై రామయ్య ఆదిలోనే హంసపాదులా కార్యక్ర మం ప్రారంభంనాడే మా కాల్ ను కొనసాగించలేకపోతున్నారా అని ప్రశ్నించారు.) విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా రామయ్య మాటలు..
స్పందన.. అక్కడ స్పందనలేదు. స్పందనలో కూర్చునేవాడికి, సమస్యలు పరిష్కారం చేయాలనే స్పందించే హృదయంకావాలి. స్పందించే హృదయం ఎవరికి కావాలి? ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి కావాలి. ఆర్థికంగా కనెక్ట్ అయ్యిఉన్న ఏసమస్యను కూడా జగన్మో హన్ రెడ్డి పరిష్కరించే స్థితిలో లేరు. నాలుగేళ్లుగా స్పందన కార్యక్రమం అంతా బూటకం. అక్కడకూర్చునే అధికారులు కూడా సరదాగా నవ్వుతూ ప్రజలనుంచి ఫిర్యాదులుతీసుకొని వీధుల్లో పకోడిపొట్లాలు కట్టేవారికి స్పందనపేపర్లు ఇచ్చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వం మాయామశ్చీంద్ర ప్రభుత్వం. ఇదంతామార్చుకొని చివరిదశలోఉన్నారు. ఇప్పటికైనా ప్రజాహిత కార్యక్రమాలు, ప్రజాస్వామ్యపద్ధతిలో, రాజ్యాంగబద్ధండా నడుచుకోండి అని సూచి స్తున్నా, ఒకరకంగా హిఈజ్ ఏ డిస్ట్రక్టర్. మనిషికి ఎప్పుడైతే సరైన ఆలోచనలు ఉండవో, అప్పుడు డిస్ట్రక్షన్ దిశగా ఆలోచిస్తాడు. ఏపనీ పాటా లేనివాడి మైండ్ దయ్యాలకు నిలయం అంటాము. అట్లాగే ఉంటుంది. లేకపోతే ఎవరైనా ప్రజా వేదికను కూల్చేస్తారా? ఇప్పటికీ అది అక్కడే ఉంది. ఎంటైర్ డెబ్రిస్. ఇప్పటికీ ఆయనదగ్గర సమాధానంలేదు. వై. యు హ్యావ్ డన్ లైక్ దట్, ఎందుకు ప్రజావేదికను కూల్చారు జగన్మోహన్ రెడ్డిగారు చెప్పండి అంటే సమాధా నంలేదు. ఆ కూల్చిన సొమ్ముఅయినా ఎవరైనా స్క్రాప్ వారికిఇస్తే 4 పింఛన్లు అయినా ఇచ్చే వాడు. ఇది సరైందికాదు.. ఆయన డిస్ట్రక్టర్ గా పేరుతెచ్చుకున్నాడుగానీ, కన్ స్ట్రక్టర్ అని ఎవ రూ అనడంలేదు."

చైతన్యరథం

# 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం - పొలిటికల్ స్టంట్

## యనమల రామకృష్ణుడు

జగనన్నకు చెబుదాం కార్యక్రమం జగన్ పొలిటికల్ స్టంట్. రాష్ట్రానికే పెద్ద సమస్యగా మారిన జగన్ రెడ్డికి చెప్పుకోవడం వల్ల ప్రజలకు ఒరిగేదేమిటి? చేకూరే అదనపు ప్రయోజనమేంటని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. తన అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ఈ బటన్ నొక్కడాలు, కొత్త పేర్లతో పథకాలు ప్రకటించడాలు వంటి సర్కస్ ఫీట్లు చేస్తున్నారే తప్పించి ఇంకేం లేదు. ఆర్భాటంగా స్పందన కార్యక్రమం చేపట్టి నాలుగేళ్లయింది. ఒక్క సమస్యనైనా పరిష్కరించారా? ఇప్పుడేమో జగనన్నకు చెబుదాం అంటున్నారు. పైగా 1902 పేరుతో మీరిచ్చిన హెల్ప్ లైన్ ఓ పెద్ద బోగస్. నాలుగేళ్లపాటు ప్రజలను మోసం చేసింది చాలదా? రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలంటీర్లను ఆపరేటర్లుగా పెట్టుకున్నా ఒక్క సమస్యా పరిష్కరించడం మీకు చేతకాదు. అయినా...ప్రజల్లోకి వచ్చి నేరుగా సమస్యలు వినలేని ముఖ్యమంత్రి ఫోన్ కాల్ ద్వారా సమస్యలు విని పరిష్కరిస్తాననడం హాస్యాస్పదం కాక మరేమిటి? ప్రజాస్వామ్యం లో ప్రజలు చెప్పేది సావధానంగా విని ప్రభుత్వ యంత్రాంగంతో పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. ఈ నాలుగేళ్లలో జగన్ రెడ్డి ఒక్కరోజైనా ఆ బాధ్యత సక్రమంగా నిర్వర్తించారా? పాలనను గాలికొదిలేసి జే ట్యాక్స్ వసూళ్లలో మునిగితేలుతున్నారు. ఇష్టారాజ్యంగా ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చేశారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని చంపేశారు. పోలవరాన్ని ప్రశ్నార్థకం చేశారు. ప్రత్యేకహోదాను అటకెక్కించారు. రైల్వే జోన్ ఊసే ఎత్తడం లేదు. వెనకబడిన జిల్లాలకు నిధులు రాకపోయినా ఉలుకూ పలుకూ లేదు.ఇన్ని సమస్యలకు కారణమైన జగన్ రెడ్డికి ప్రజలు ఏం చెప్పుకోవాలి? గత టీడీపీ ప్రభుత్వంలో పీపుల్స్ ఫస్ట్ పేరుతో కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాం. 1100 టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చాం. సమస్య పరిష్కారం ఏ దశలో ఉందో తెలుసుకునేందుకు సీఎం డ్యాష్ బోర్డుకు అనుసంధానం కూడా చేశాం. మరి జగన్ రెడ్డి చేస్తున్నదేమిటి? తాడేపల్లి ప్యాలెస్ గడప దాటకుండా బోగస్ పథకాలకు రిబ్బన్ కటింగ్ చేస్తే నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదు. రాజకీయ లబ్ధి



కోసం చేస్తున్న డ్రామాలు రాష్ట్రమంతా గమనిస్తోంది. గడపగడపకు మన ప్రభుత్వం, ఇంటింటికీ స్టికర్లు అంటూ చేసిన హడావుడికి ప్రజలు ఛీ కొట్టినా జగన్ రెడ్డి, వైసీపీ నేతలకు బుద్ధి వచ్చినట్టు లేదు. జగనన్నకు చెబుదాం అంటూ మరో ఫెయిల్యూర్ ప్రోగ్రామ్ తో వచ్చేస్తున్నారు. జగన్ రెడ్డి నకిలీ పథకాలకు కాలం చెల్లింది. మీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# డ్వాక్రా సంఘాలకు సాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి : ఆచంట సునీత

జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ముఖ్యమంత్రిగా భావించడంలేదని, ఆయన్ని బటన్ సీఎం, ఫేక్ సీఎం, సైకో సీఎంగా పిలుచుకుంటున్నారని. అక్కచెల్లెమ్మలకు న్యాయం చేస్తానంటూ మహిళల ఓట్లు దండుకున్న జగన్, ఆసరాపేరుతో వారికి కోట్లరూపాయల టోకరావేశాడని, టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికారసమితి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఆచంటసునీత తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. "తాడేపల్లిలో కూర్చొని తనజేబులు నింపుకోవడం తప్ప ముఖ్యమంత్రి ఏనాడు డ్వాక్రామహిళలకు ఏంచేసింది లేదు. ఆసరాపథకం కింద జగన్మోహన్ రెడ్డి మార్చి25న బటన్ నొక్కితే, నేటికీ డ్వాక్రామహిళల అకౌంట్లలో డబ్బులు పడలేదు. ఉత్తుత్తిబటన్ నొక్కుళ్లతో పాలన చేసే ముఖ్యమంత్రి ఫేక్ ముఖ్యమంత్రి కాదా? అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో కేవలం రెండువిడతలు మాత్రమే డ్వాక్రా రుణమాఫీ చేశాడు. మూడోవిడత సొమ్ము నేటికీ మ హిళల ఖాతాల్లో వేయలేదు. 4వ విడత మాఫీసొమ్ము జగన్ ఇస్తాడనే నమ్మకం మహిళలకు లేదు. మహిళల ఖాతాల్లో పడాల్సిన రుణమాఫీ సొమ్ముని జగన్ తనప్యాలెస్ కు మళ్లించు కున్నాడా అని ప్రశ్నించారు. పబ్లిసిటీకోసం ఉత్తుత్తి బటన్లు నొక్కడంతప్ప, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బుపడిందో లేదో ముఖ్యమంత్రి పట్టించుకోవడంలేదు. జగన్ తన పబ్లిసిటీ కోసమే ఉత్తుత్తి బటన్లు నొక్కుతున్నాడు గానీ, తరువాత లబ్ధిదారుల ఖా తాల్లో డబ్బుపడిందా లేదా అని ఎందుకు ఆలోచించడు? తమకు ఇంకా డబ్బురాలేదని డ్వా క్రామహిళలు మండల, జిల్లా కార్యాలయాలచుట్టూ తిరుగుతున్నా ఎలాంటి ఉపయోగంలేదు. ఖాళీ చెక్కులు ఇచ్చారు ఖాతాల్లో డబ్బులు పడలేదు అంటుంటే, సీసీలు, ఏపీఎంలు, మాకే జీతాలు సరిగా రావడంలేదని చెప్పి బావురుమంటున్నారు. జగన్ జగన్నాటకంలో డ్వాక్రా మహిళలకు అడుగడుగునా మోసమే ఎదురవుతోంది. డ్వాక్రా మహిళల్ని ఏంఉద్ధరించాడని ఈ సిగ్గులేని ముఖ్యమంత్రి వారితో పాలాభిషేకాలు చేయించుకున్నాడు? తనసభలు, సమావేశాలకు రాకపోయినా, ప్రజల్ని తరలించకపోయినా పనిగట్టుకొనిమరీ డ్వాక్రా మహిళల్ని వేధి స్తున్న ముఖ్యమంత్రిని ఇప్పుడేచూస్తున్నాం.చంద్రబాబు పాలనలో పనితీరుతో ప్రజలమనస్సులు గెలుచుకున్న డ్వాక్రామహిళలు, నేడు ప్రజలకు ముఖం చూపించలేని దుస్థితికి వచ్చారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రాసంఘాలు ఎలా ఉండేవో, డ్వాక్రామహిళలు ఎంత సంతో షంగా ఉండేవారో జగన్ తెలుసుకోవాలి. తాడేపల్లిప్యాలెస్ వదిలి జగన్ ప్రజల్లోకి వెళ్తే, వారు తనను ఏమనుకుంటున్నారో అర్థమవుతుంది. గతప్రభుత్వంలో డ్వాక్రాసంఘాలు పని తీరుతో ప్రజలమనసులు గెలుచుకున్నాయి. కానీ నేడు జగన్ జమానాలో డ్వాక్రామహిళలు ప్రజలకు ముఖంకూడా చూపించలేని దుస్థితిలోఉన్నారు. జగన్ ని నమ్మడమే వారికి పెద్ద శాపంగా మారింది. అభయహస్తం పథకంకింద డ్వాక్రామహిళలు దాచుకున్న రూ.2వేలకోట్ల సొమ్ముని కూడా జగన్ కాజేశాడు. డ్వాక్రారుణమాఫీ చేయలేని అసమర్థసీఎం, వారి పొదుపు సొమ్ము దిగమింగిన అవినీతిసీఎం అక్కచెల్లెమ్మలను ఉద్ధరిస్తాడా? డ్వాక్రామహిళలంటే జగన్ పల్లకీలుమోసే బోయీలుకాదు. తనసభలు, ప్రభుత్వకార్యక్రమాలకు రావడంలేదని డ్వాక్రామహిళలు రావడంలేదని, జగన్ వారిని ఇబ్బందిపెట్టిన ఘటనలు కోకొల్లలు. సభలకు వచ్చినవారు కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా వెళ్లకుండా వారిని నిర్బంధించలేదా అని ప్రశ్నించారు. 4ఏళ్లలో డ్వాక్రామహిళలకు జగన్ ఏంచేశాడో చెప్పాలి. వారికి చేసిన సాయంపై పూర్తి వాస్తవాలతో శ్వేతపత్రం విడుదలచేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నామన్నారు. జగన్ తనపాలనలో డ్వాక్రామహిళలకు ఏంచేశాడో సమాధానం చెప్పాలన్నారు. వారికిచేసిన మం చిపై ముఖ్యమంత్రితో, ప్రభుత్వంతో బహిరంగచర్చకు తాముసిద్ధమని సవాల్ చేస్తున్నాం. తన పాలనలో డ్వాక్రామహిళలకు చేసినసాయంపై, పూర్తివాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నా. జగనన్న గృహనిర్మాణం పథకానికి డ్వాక్రా మహిళల పొదుపుసొమ్ముని వినియోగించే ప్రయత్నంచేసిన జగన్ గ్రూపుల్లోని సభ్యుల మధ్యే తగాదాలుపెట్టి చోద్యంచూస్తున్నాడు. డ్వాక్రా మహిళలకు ఇదిగో ఈ సాయం చేశానని ముఖ్యమంత్రి చెప్పగలడా అని ప్రశ్నించారు. డ్వాక్రాసంఘాలకు ఒక్కోగ్రూపుకు చంద్రబాబు రూ.5లక్షల పావలావడ్డీరుణం అందిస్తే, దాన్ని రూ.10లక్షలకు పెంచుతానని చెప్పిన జగన్, చివరకు రూ.3లక్షలకు కుదించాడు. డ్వాక్రాగ్రూపుల రుణపరిమితి పెంచవచ్చని ఆర్బీఐచెప్పినా కూడా ఈ ముఖ్యమంత్రి కావాలనే దాన్నితగ్గించారు. రుణపరిమితి తగ్గిపోవడంతో డ్వాక్రా సంఘాలు, మహిళల ఆర్థికాభివృద్ధి కుంటుపడింది. ఈ సమస్యపై జగన్ ఏనాడైనా ఆలోచించారా అని ఆమె అడిగారు. చంద్రబాబు హయాంలో ప్రభుత్వంలో, పాలనలో కీలకంగా వ్యవహరించిన డ్వాక్రామహిళలు, జగన్ హయాంలో ప్రభుత్వకార్యక్రమాలు, బహిరంగసభలకు జనాల తరలింపుకే పరిమిత మయ్యారు. చంద్రబాబు ప్రభుత్వంలో, పరిపాలనలో డ్వాక్రా మహిళల భాగస్వామ్యాన్నిపెంచారు. ఇసుక రీచ్‌ల నిర్వహణ, ధాన్యంకొనుగోళ్ల వంటి పెద్దపెద్దబాధ్యతల్ని వారికి అప్పగించి, వారి సమర్థతను ప్రపంచానికి తెలియచేశారు. డ్వాక్రామహిళలు చెప్పిన పని సక్రమంగా, సమర్థవం తంగా చేస్తారని నమ్మిన ఏకైక వ్యక్తి చంద్రబాబు ఒక్కరే. అందుకే వారికాళ్లపై వారు నిల బడేలా మహిళల్ని ప్రోత్సహించారు. గతప్రభుత్వంలో డ్వాక్రామహిళలే సాధికార మిత్రలుగా ప్రతిఇంటిగడపతొక్కి ప్రభుత్వ పనితీరు, సంక్షేమపథకాల అమ లుపై దృష్టిపెట్టారు. జగన్ రాగానే వాలం టీర్ వ్యవస్థను తీసుకొచ్చి, డ్వాక్రా సంఘా ల్ని నిరుపయోగంగా మార్చాడు. డ్వాక్రా మహిళలంటే జగన్ దృష్టిలో సభ లు, సమావేశాలకు ప్రజల్ని తరలించే



వారుమాత్రమే. ఖాళీచెక్కులతో ఆసరా పేరుతో మహిళలకు టోకరావేసిన జగన్ మరోమోసానికి తెరతీ శాడు. అన్నిజబ్బులకు ఒకటే మందుఅన్నట్లు, ఏంచెప్పినా జగన్ బటన్ నొక్కుతాను అంటు న్నాడు. పోలవరం, అమరావతి నిర్మాణాలపై ప్రశ్నిందినా, అభివృద్ధి ఏదన్నా.. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ సొమ్ము అందలేదన్నా, రైతులకు పరిహారం ఇవ్వలేదన్నా బటన్ నొక్కే పనిలోనే జగన్ ఉన్నాడు. ప్రజలకు ఏంఒరగబెట్టాడని, ఏ ముఖం పెట్టుకొని ముఖ్యమంత్రి తనబొమ్మతో కూడిన స్టిక్కర్లను గోడలపై వేయిస్తున్నాడన్నారు. ప్రజల సంక్షేమంపై, రాష్ట్రాభివృదిపై జగన్ కు చిత్తశుద్ధి లేదు. ఫిబ్రవరిలో కల్యాణమస్తు పథ కానికి నిధులు ఇచ్చానన్నాడు. ఇప్పటివరకు ఆపథకం సొమ్ము అర్హులకు చేరలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ముకోసం వేలాదివిద్యార్థులు రోడ్లెక్కే పరిస్థితివచ్చినా ముఖ్యమంత్రిలో చలనంలేదు. అధికారం లోకి వచ్చి 4ఏళ్లు దాటుతున్నా, ఆచరణ సాధ్యంకాని మోసపూరిత మాటలతో జగన్ ఇప్పటికీ ప్రజల్ని వంచిస్తూనే ఉన్నాడు. అబద్ధాలు, మోసాలతో జగన్ చేత గాని ముఖ్యమంత్రిగా, చరిత్రహీ నుడిగా మిగిలి పోనున్నాడు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని వాడు, డ్వాక్రామహిళలకు రుణ మాఫీసొమ్ము ఇవ్వనివాడు, రైతులకు పంటలబీమా సొమ్ము అందించ లేనివాడు సిగ్గులేకుండా ఏముఖం పెట్టుకొని జనాల ఇంటిగోడలపై తన బొమ్మతో కూ డిన స్టిక్కర్లు వేయిస్తున్నాడు? నాడు-నేడు పేరుతో టీడీపీప్రభుత్వం నిర్మించిన భవనాలకు వైసీపీ రంగు లేశారు. అంగన్ వాడీభవనాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఎలాంటి సమస్యల్లో ఉన్నాయో తెలుసుకోండి." అని సునీత సూచించారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



టీడీపి అధికారంలోకి వచ్చాక తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తామని. మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చాను. జిల్లా కోర్టు భవనం ముందు న్యాయవాదులు పాదయాత్రకి సంఘీభావం తెలిపారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాను. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# తడిసిన ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలి

అధిక వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతుల వద్ద నుంచి నేరుగా ధ్యాన్యం కొనుగోలు చేయాలని. రైతులను దోచుకుంటున్న దళారులకు అడ్డుకట్ట వేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. టిడిపి శ్రేణులతో కలిసి వెళ్లి మంగళవారం నాడు రావులపాలెం తహశీల్దార్ ముత్యంజయరావుకు వినతపత్రాన్ని అందజేశారు. ఈ



సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అన్ని పంటలు పాడైపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు ప్రభుత్వం స్పందించి తడిసిన ధ్యానం కొనుగోలు చేసి కిట్టుబాటు ధర కల్పించి రైతుల కన్నీళ్ళు తుడవాలని వారికి అండగా నిలచి ఆదుకోవాల్సిన సమయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామరావు, యర్రంశెట్టి నాగేశ్వరరావు(బుజ్జి),జక్కంపూడి వెంకటస్వామి, కేతా శ్రీను, మాసాబత్తుల ఆనందరావు, పడాల బుల్లికొండారెడ్డి, బొంతు రాము, గుర్రాల నాగభూషణం, సిద్దిరెడ్డి శ్రీనివాస్, మిరియాల రాము, సిద్ధంశెట్టి సురేష్, గుబ్బల రమణ, సాధనాల సత్యనారాయణ, మానే గోవిందు, వాసంశెట్టి రామకృష్ణ, కట్టా శ్రీను, అత్తిలి వెంకటేశ్వరరావు, వైట్ల ప్రసాద్, కె. అమ్మన్న నాయుడు, శ్రీరామూర్తి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి



అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులకు తగిన నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతూ కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ అర్బన్ ఎంఆర్ఓ కు మంగళవారం వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్



అకాల వర్షాలతో అద్దంకి నియోజకవర్గంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలు చేస్తూ చిత్తశుద్ధి లేకుండా రైతులకు నష్టపరిహారం అందించడంలో పూర్తిగా విఫలమైందని రవికుమార్ ధ్వజమెత్తారు. ఆరుగాలం రైతులు శ్రమించి పండించిన పంట కోత దశ సమయంలో అకాల వర్షం దెబ్బతీసిందని. దీంతో మొక్కజొన్న, మిర్చి, పసుపు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే మార్క్ఫెడ్ ద్వారా తడిసిపోయిన మొక్కజొన్న, పసుపు సేకరించి రైతులను ఆదుకోవాలని రవికుమార్ డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోకపోతే తెలుగుదేశం పార్టీ రైతులు పక్షాన నిలిచి పెద్ద ఎత్తున ఉద్యమం చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు.

# అన్నా క్యాంటీన్లను ప్రారంభించాలి



పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించడమే టీడీపీ సిద్ధాంతమని, అందులో భాగంగా అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామనిటీడిపి నియోజకవర్గ యువ నాయకులు, సర్పంచ్ ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ శనివారం 20వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 8 వ రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పలుచోట్ల పేదలకు. నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని. నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 475 మంది అన్నార్తులు భోజనాలు చేశారు.. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంబటి లక్ష్మిరాజ్యం గారు, బొబ్బది వెంకటరమణ , పేట పద్మ, ఆదిరెడ్డి ఆదినారాయణ, మోహన్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ముద్దనూరు మండల నేతలతో భూపేష్ రెడ్డి సమావేశం



జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు మండలంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి మండల టీడిపి నాయకులు. కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం, పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలు, చర్చించారు. అనంతరం కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

## ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం

శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి కన్నలి గ్రామంలో మంగళవారం నాడు ఇంటింటికి బొజ్జల కార్యక్రమంలో కన్నలి గ్రామంలో అంగన్వాడి స్కూలును గత ప్రభుత్వంలో తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించాము అయితే జగనన్న ప్రభుత్వంలో నాలుగేళ్ల నుంచి కన్నలి గ్రామంలో అభివృద్ధి లేదు స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పై నియోజకవర్గ ఇన్చార్జ్ సుధీర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## చల్లా బాబుకు ఘన స్వాగతం



నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చల్లా రామచంద్ర రెడ్డికి చౌడేపల్లి మండలంలోని గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఇంటింటికి మీ చెల్లా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇదేం కర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. జగన్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాన్ని ఆయన ఎండగట్టారు. జగన్ పాలనలో అన్ని వర్గాలు నిర్వీర్యమైపోయారని ఆయన అన్నారు. ఇలాగైతే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిపించి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు,

# సంపాదకీయం



## హామీలు బోలేడు, అమలు శూన్యం

జగన్ అబద్ధాల పుట్ట. ఇది జగమెరిగిన సత్యం. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను 95.5% నెరవేర్చానని జగన్ ఘనంగా చెప్పుకుంటూ ఉంటారు. మిగిలిన 1.5 హామీలు ఏమిటో స్పష్టం చేస్తే ప్రజలకు వాస్తవం ఏమిటో తెలుస్తుంది. సిపిఎస్ రద్దు, ప్రతి ఏటా క్యాలెండర్, రాజధాని అమరావతి పోలవరం నిర్మాణం, దశల వారి మధ్య నిషేధం వంటి వాటికి జగన్ ఏమని సమాధానం చెబుతారు. ఒకసారి శంకుస్థాపన చేసిన వాటికి మళ్లీ మళ్లీ చేస్తూ ఒకసారి ప్రారంభించిన పథకాలను మళ్లీ ప్రారంభించి ఆత్మానందం పొందుతున్నారు. ఇందులోని నిజాలు ఏమిటో ప్రజలకు తెలియవని సీఎం జగన్ అపోహపడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు నిశితంగా గమనిస్తూనే ఉన్నారు. అవకాశం వచ్చినప్పుడు తమ నిర్ణయం ఏమిటో, తడాఖా ఏమిటో చూపిస్తారనడంలో సందేహం లేదు. జగన్ రాష్ట్ర ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా విడగొట్టారు. అందుకు ఎన్ని కుట్రలు పన్నాలో అన్నీ చేశారు. నియంత లాగా రాష్ట్రాన్ని పరిపాలించడమే కాదు తన పార్టీలో సహచరుల మంత్రుల విషయంలోనూ జగన్ ది ఇదే ధోరణి. దేశంలో ఎక్కడ, ఏ ప్రభుత్వము ఇటువంటి వికృత రూపాన్ని ప్రదర్శించడం లేదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ముసుగులో రాజరికం రాజ్యమేలుతున్నది. వైసిపి ప్రభుత్వం లో పెత్తనం చలాయించేది రెడ్డి కుల సామాజిక వర్గీయులేనన్నది విస్పష్టం. అందుకు సజ్జల రామకృష్ణారెడ్డి విజయ్ సాయి రెడ్డి,వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లది ప్రముఖ స్థానం అన్నది అందరికీ తెలుసు. బీసీ,ఎస్సీ ఎస్టీ మంత్రులు నిమిత్తం మాత్రులు. వారు విధులను, బాధ్యతలు స్వేచ్ఛగా నిర్వహించుకునే అవకాశం లేకుండా చేశారు. క్యాబినెట్ తో లేకుండా తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో కలసి కూర్చుని ఇష్టానుసారంగా రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం అమలు చేయడం పెత్తందారి వ్యవస్థకు ప్రతిరూపమే. రాజ్యాంగబద్ధ పాలనకు సమాధి కట్టి సమస్త పాలన యంత్రాంగాన్ని సలహాదారులే శాసిస్తున్నార న్నది కఠోర సత్యం. పరిపాలన చేయడం చేతకాక జనం దృష్టి మరల్చటానికి విభజించు పాలించు విధానానికి జగన్ శ్రీకారం చుట్టారు. మొన్నటి వరకు మూడు రాజధానుల నాటకం నడిపి ప్రాంతీయ ద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటానికి చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. వైసిపి పాలనలోనే సామాజిక న్యాయం సాధ్యమంటూ చెబుతున్న సీఎం జగన్ పదవులు కట్టిపెట్టిన వారిలో సుమారు వెయ్యి మందికి పైగా ఆయన సామాజిక వర్గాన్ని వర్గానికి చెందిన వారే కావటం అబద్ధం ఏమి కాదు. వైసిపి అరాచక పాలనలో ఏ వర్గం వారు కూడా సంతోషంగా లేరన్నది వాస్తవం. జగన్ సెగ అందరిని తాకింది. ప్రశ్నించే గొంతుకులను అణిచివేయడానికి దారుణమైన పద్ధతులను అనుసరిస్తున్నారు. అరాచకాలు సాగిస్తున్నారు. పౌర హక్కులను కాలరాస్తున్నారు. మానవ హక్కులను హరించి వేస్తున్నారు. కానీ అరాచకాల పర్వం ఎల్లకాలం సాగదు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తూనే ఉన్నారు. అసంతృప్తి అసహనంతో రగిలిపోతున్న గొంతుకలు మళ్లీ గళం విప్పుతున్నాయి. అవి ఒక్కొక్కటిగా మొదలై నిప్పులా మారుతాయి. ఆ జ్వాలలు జగన్ పాలనను కూడా తప్పకుండా తాకుతాయి. రాష్ట్రంలో దమన కాండసాగించే జగన్ పాలనకు చరమగీతం పాడుతారు. సీఎం జగన్, ఆయన దాబేదారులకు కూడా ఈ విషయం బాగా తెలుసు. అందుకని మార్పు తప్పదన్న విషయం వారు అర్థం చేసుకోక తప్పదు.


# విపత్తు బాధితుల భాందవుడు చంద్రబాబు

ఆపత్కాలంలో ఆదుకొన్న వారే నాయకుడు.అధికారం అనుభవించడం కోసం కాదు ప్రజల కష్టాలను అర్థం చేసుకొని తన కష్టాలుగా భావించేవారే నాయకుడు. భాధితులకు సరైన న్యాయం చేసి ప్రయోజన కరమైన సాయం అందించే వారే అసలైన నాయకుడు. నాయక త్వం అంటే ప్రజలను అబద్దాలతో సమ్మోహన పరిచే వాగాడంబరం కాదు. అండగా వుండటం, చేయూత, పరిహారం,భరోసా అన్నికలిసిన పేరే నారా చంద్రబాబు నాయుడు.ఎక్కడ ఏ విపత్తు సంభవించినా అది హరికేన్ తుఫాన్ అయినా,ఉత్తరాఖండ్ వరదలు అయినా,ఒరిస్సా తుఫాను భాధితులను ఆదుకోవడం అయినా,హూద్ హూద్ తుఫాను అయినా,తిత్లి తుఫాను అయినా,అకాల వర్షాల విధ్వంసం అయినా నేనున్నాను అంటూ భాధి తులను ఆదుకొనేందుకు ఆగమేగాల స్పందించడం, ఆపత్కా లంలో ఆదుకోవడంలో చంద్రబాబును మించిన నాయకుడు లేడు.వాతావరణం సహకరించక పోయినా విపత్తు కన్నా వేగంగా స్పందించడం ఆయన తత్వం. భాధితులకు నేనున్నాను అధైర్యపడ కండి ఆదుకొంటాను అంటూ వారిలో ఒక భరోసా నింపేందుకు,వారి కష్టాలు స్వయంగా చూసి సాయం అందించి అండగా నిలిచేందుకు ముందు వుంటారు చంద్రబాబు. రాష్ట్రంలో ప్రజలెన్నుకొన్న ప్రభుత్వం వుండి కూడా అకాలవర్షాలకు పంటలు నీటమునిగి రైతులను ఆదుకొనే దిక్కు లేక,రైతులు దిక్కులు చూస్తున్న సమయంలో బాధ్యత గల ప్రతిపక్షనాయకుడుగా వారికి అండగా వుండి వారిని ఆదుకొనేందుకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి న్యాయం చేసేందుకు చంద్రబాబు మూడు రోజులు పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు పర్యటించారు. గోదావరి జిల్లాల్లో 8 నియోజక వర్గాల పరిధి గ్రామాల్లో పర్యటించి అకాల వర్షాలకు తడిచి మొలకెత్తిన ధాన్యాన్ని,పంటకోసి నీళ్లలో కుళ్లి పోతున్న వరి,ఇతర పంటలను పరిశీలించి రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని,మీ కోసం ప్రభుత్వం పై నేను పోరాడుతానని,పెట్టుబడులు,కాయకష్ట ం, వారి ఆశలు అకాల వర్షాల పాలై రోధిస్తున్న రైతులకు భరోసా ఇచ్చారు. అకాల వర్షాలకు పంటలు కోల్పోయి రోధిస్తున్న రైతులకు అండగా నిలిచేందుకు, వారికి నష్ట పరిహారం ఇప్పించేందుకు మండుటెండలో పొలాల్లో బురదలో,గట్లమీద నడుస్తూ, ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ రైతుల కష్టాలు, కన్నీళ్లను ప్రత్యక్షంగా చూసి చలించిపోయ్యారు చంద్రబాబు. జగన న్న కాలనీ లే-అవుట్ లలో రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం రాశులు, తడిసి రంగుమారిన, మొలకలు వచ్చిన ధాన్యాన్ని స్వయంగా పరిశీలించారు. కోతకొయ్యకుండా నేలనంటి కుళ్లిపోయిన వరికంకులను చూశారు, చిల్లులు పడి ఉన్న గోనెసంచులను తనిఖీ చేశారు.రైతులు మా పరిస్థితి ఇంత దారుణంగా వుంది సార్ అంటూ కుళ్లి పోయిన వరి కంకులు, రంగు మారిన, మొలకలెత్తిన ధాన్యాన్ని చంద్రబాబుకు చూపించి తమ గోడు చెప్పుకుని విలపించారు రైతులు. అధికారులు ఎవరైనా వచ్చారా అని అడగగా తమ వద్దకు అధికారులు ఎవ్వరూ రాలేదని, మీరు వస్తున్నారని రాత్రికి రాత్రే ధాన్యం కొనుగోలు మొదలు పెట్టారని చెప్పారు రైతులు . మీ కష్టాలను నేను చూశాను.మీ బాధలు విన్నాను.మీకు న్యాయం జరిగేవరకు నేను అండగా ఉంటాను అని చంద్రబాబు రైతులకు ధైర్యం చెప్పారు. రైతు ఆరుగాలం పండించిన పంట నీటమునిగి కష్టాలు పడుతుంటే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ కనీసం రైతులను ఓదార్చ లేదని, భరోసా ఇవ్వలేదని,కనీసం రైతులను పరామ ర్శించే దిక్కు లేదన్నారు చంద్రబాబు. వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఇది దగా ప్రభుత్వం అన్నారు.ప్రభుత్వానికి నూకశాతం అంటూ రైతులను సొమ్ములు కట్టమంటున్నారని, బ్రోకెన్ రైస్ అంటూ లారీకి రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.తడిచిన ధాన్యాన్ని కొనేదాకా వైసీపీ ప్రభుత్వంపై పోరాడ తానని స్పష్టంచేశారు. రైతాంగం సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు చంద్రబాబు. ప్రతి ఏటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని చెప్పారు.రైతులను దళారులు,మిల్లర్లు దోపిడీ పై ఆయన నిప్పులు చెరిగారు.రైతులు పక్షాన చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీసి రైతుల్లో ధైర్యం నింపారు. చేతికొచ్చిన పంట కళ్ల ముందే తడిసి ముద్దవడంతో అన్నదా తల గుండె చెరువైంది.అకాల వర్షాల కు పొలాల్లోని పంటలు దెబ్బతినడం ఒక ఎత్తుకాగా, నూర్పిడి చేసి కల్లాల్లో ఆరబెట్టిన, చివరికి మార్కెట్ యార్డుల్లో ఆరబోసిన వరి ధాన్యం తడిచి ముద్ద అయి మొక్కలు వస్తున్నాయి. కల్లాల్లో వున్న మొక్కజొన్న,ఎండబెట్టిన మిరప, ఉడికించి అరబెట్టిన పసుపు పంటలు వానలకు నాశనం అయి రైతుల పరిస్థితి హృదయ విదారకంగా వుందని,ముఖ్యమంత్రి రోమ్ తగల పడుతుంటే ఫిడేల్ వాయించుకొన్నట్లు వ్యవహరిస్తున్నారు అన్నారుచంద్రబాబు. చేతికి వచ్చిన పంటలు నోటికి అందకుండా పోయ్యాయని రైతులు కన్నీరు మున్నీరవుతున్నా హృదయం లేని ప్రభుత్వం పట్టించు కోవడం లెదన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యం అరబెట్టకపోతే మొలకలు వస్తున్నాయి. ఆరబెడితే మళ్లీ వర్షానికి తడిసిపోతుంది. ఆరబెట్టిన తర్వాత వర్షం వస్తే ధాన్యం మళ్లీ రాశులుగా చేయడం చాలా కష్టంగా మారి రైతులకు ఏంచేయాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి జగన్ రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని మాటల్లో తప్ప చేతల్లో ఆదుకొన్నది ఎక్కడా కనపడదుఅన్నారు. గతంలో విపత్తులొచ్చిన వెంటనే అధికారులు ఏయే పంటలు ఎంతెంత విస్తీర్ణంలో ఎక్కడెక్కడ దెబ్బతిన్నాయో ప్రాథమిక అంచనాలు వెల్లడించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని . ఇ-క్రాప్‌లో నమోదు చేసిన పంటలు నష్టపోతేనే పరిహారం ఇస్తున్నందున, అంత వరకే నష్టం జరిగిందంటున్నారు. మిగతా నష్టాలను కనీసం పరిగణనలోకి తీసుకోవట్లేదు. కౌలు రైతుల పంట పొలాలు మునిగినా అవి ఇ-క్రాప్‌లో నమోదు కావట్లేదు కనుక ఆ నష్టాలను వదిలేస్తున్నారు. ఎన్యూమరేషన్‌లో పారదర్శకత పాటించకుండం లేదు. పకృతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతులకు కొంత సొమ్మును అందించి వెసులు బాటు కల్పించాలనే సదుద్దే శంతో ప్రవేశ పెట్టిన పంటల బీమా నేతిబీర చందమైంది అన్నారు.ధాన్యం కొనుగోలులో నూతన విధానం అస్థవ్యస్థనంగా తయారు అయిందని, గోనెసంచులు,లారీలు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది అన్నారు.50 శాతం పైగా ధాన్యం కల్లాల్లోనే ఉందని అన్నారు చంద్రబాబు. రైతులకు రాజకీయాలు ఆపాదించి సంచులు ఇవ్వడం లేదని,మిల్లర్లు పెడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావని,ముక్క పేరుతొ దోపిడీ చేస్తున్నారు అని రైతులు వాపోయ్యారు.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి
చైతన్యరథం
https://www.telugudesam.org/



దేశంలో 16జాతీయ ప్రాజెక్టులుంటే పోలవరాన్ని చంద్రబాబు 72శాతం పనులు పూర్తిచేశారు. నాబార్డ్ ద్వారా కేంద్రం రూ.11,537కోట్లు రీఎంబర్స్ చేసింది. అసమర్థ పాలనతో పనులు చేయలేక చేతులెత్తేశారు. రివర్స్ టెండరింగ్ డ్రామాతో డ్యామ్‌ని బ్యారేజీ చేసారు. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి





# పంట మునిగింది పరిహారం ఇవ్వండి

తాడేపల్లి గడప దాటకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు భరోసా ఏం కనిపిస్తారని తణుకు మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ప్రశ్నించారు. మంగళవారం తణుకులో ఆయన మాట్లాడారు. రైతులకు పంట నష్టం అందజేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న తణుకులో పోరుబాట యాత్ర చంద్రబాబు నాయుడు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇరగవరం నుంచి తణుకు వరకు జరిగే ఈ పాదయాత్ర అనంతరం వేలాది మంది రైతులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నల్లజర్ల

రైతులకు పంట నష్ట పరిహారాన్ని ఇవ్వాలని కోరుతూ నల్లజర్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం టిడిపి నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకట రాజు హాజరయ్యారు. అనంతరం డిప్యూటీ ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

ఉండ్రాజవరంలో....

ప్రస్తుతం వర్షాలకు రైతులు ఎదుర్కుంటున్న ధాన్యం కొనుగోలు సమస్య మరియు పంట మునిగిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని ఉండ్రాజవరం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మాట్లాడారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.

భట్టిప్రోలులో

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం భట్టిప్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం జరిగింది. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలని జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఈరోజు మండల గ్రామం భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండల ఎమ్మార్వో కార్యాలయమునకు ర్యాలీగా విచ్చేసి ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాకా శేషు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, తూనుగుంట్ల సాయి బాబా, మాజీ అధ్యక్షులు కర్ణ శ్రీనివాసరావు, కుక్కల వెంకటేశ్వరరావు, వేములపల్లి జగన్నాథం, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, అనగాని ఏడుకొండలు, డోలా శివకుమార్, యడ్ల జయశీలరావు, బొర్రా సాంబయ్య, వామనపల్లి కోటేశ్వరరావు, దీపాల ప్రసాద్, పరుచూరి రఘు, వాకా వెంకట నారాయణ, భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లూరులో..

అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలని జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రం కొల్లూరు లో మాజీ ఎంపీపీ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధు సూదన్ ప్రసాద్ ఆధ్వర్యంలో కొల్లూరు మండల ఎమ్మార్వో కార్యాలయమునకు ర్యాలీగా విచ్చేసి ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేసారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని, ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మోటార్ సైకిళ్ళు కు గోనె సంచులు కట్టుకొని రైతుల వినూత్న ర్యాలీ

చంద్రబాబు నాయుడు ఆదేశానుశారం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని రైతు పోరుబాట కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జీ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలోని ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో భాగంగా మౌంజీపాడు నుంచి రైతు సోదరులతో కలిసి పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి వినూత్నముగా మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ చౌదరి మాట్లాడుతూ.. రైతులకు న్యాయం చేయడానికి రైతుల సమస్యలను తెలియజేసే విధంగా వినూత్నంగా మంగళవారం ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయకపోవడం దారుణం



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని మంగళవారం పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. తేమ శాతం పేరుతో ధాన్యం కొనుగోలులో ఆంక్షలు విధించడం సరైన పద్ధతి కాదన్నారు.
ప్రభుత్వం తక్షణమే స్పందించి తేమశాతం సంబంధం లేకుండా రైతుల వద్దన్న తడిసిన ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. అదేవిధంగా పిడుగుపాటుతో మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని సూచించారు.







చైతన్యరథం
https://www.telugudesam.org/



'నాకు 81 ఏళ్లు. నన్ను, నా కుటుంబాన్ని చంపాలని చూస్తున్నారు. అయినా, చివరి శ్వాస వరకు పేదలకు సేవ చేస్తా. పేదల రక్షణ కోసం నా పోరాటం కొనసాగిస్తా. నేను కర్ణాటక భూమి పుత్రుడిని. ఈ ఎన్నికల్లో కాంగ్రెసును గెలిపించండి" - మల్లికార్జున ఖర్గే

## 'ది కేరళ స్టోరీ' చిత్రబృందానికి బెదిరింపులు




ముంబయి: సుదీప్తో సేన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ది కేరళ స్టోరీ'. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ సినిమా ప్రదర్శనకు కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంటే.. మరికొంత మంది మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర దర్శకుడు, ఇతర సిబ్బందికి గుర్తు తెలియని నంబర్ నుంచి బెదిరింపు సందేశం వచ్చింది. 'ఒంటరిగా బయటకు వెళ్లొద్దు.. మీరు మంచి పనులు చేయలేదు' అని సందేశంలో ఆగంతకుడు బెదిరించాడు. దీనిపై సుదీప్తో సేన్ ముంబయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ బెదిరింపులపై రాతపూర్వకంగా ఫిర్యాదు అందకపోవడంతో ప్రస్తుతానికి ఎఫ్ఐఆర్ నమోదుకాలేదు. అయితే ఆ సినిమా సిబ్బందికి మాత్రం పోలీసులు భద్రత కల్పించారు.

**పన్ను మినహాయించిన ఉత్తర్‌ప్రదేశ్..**

ఈ సినిమాను కొన్ని రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రదర్శనను నిషేధిస్తున్నాయి. ఈ సమయంలో ఉత్తర్ ప్రదేశ్ మాత్రం ఈ సినిమాకు పన్ను మినహాయింపు ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్విటర్ వేదికగా వెల్లడించారు. ఇదివరకు మధ్యప్రదేశ్ కూడా ఈ మినహాయింపునిచ్చింది.

ఈ చిత్రాన్ని పశ్చిమ్ బెంగాల్‌లో నిషేధం విధించిన నేపథ్యంలో యూపీ ప్రభుత్వం నుంచి ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. రాష్ట్రంలో విద్వేషం, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకూడదన్న ఉద్దేశంతో బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ నిర్ణయం తీసుకున్నారని అధికారులు తెలిపారు. ఈ చిత్రాన్ని ఎక్కడైనా ప్రదర్శిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలుంటాయని చెప్పారు.

## నేడు స్టాలిన్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ?

డీఎంకే నేతల్లో టెన్షన్ మొదలైంది. రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు ముహూర్తం ఖరారైనట్లు జరుగుతున్న ప్రచారమే ఇందుకు కారణమైంది. రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలోకి అడుగిడిన స్టాలిన్ మంత్రివర్గంలో మార్పులు చేర్పులు చోటు చేసుకోనున్నాయంటూ ఆ పార్టీ అధిష్టానం నుంచి వెలువడుతున్న లీకులతో పార్టీ నేతల్లో టెన్షన్ మొదలైంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో ఎవరి పదవి ఊడుతుందో, ఎవరికి కొత్త పదవి వచ్చి పడుతుందోనన్న ఉత్కంఠ ఆ పార్టీ ఎమ్మెల్యేలను నిలువనీయడం లేదు. కొంతమంది మంత్రుల పనితీరు సరిగ్గా లేకపోవడం, ఇంకొంతమంది పార్టీ అధిష్టానం పట్ల విశ్వసనీయత చూపకపోవడం, మరికొంతమంది నిర్లక్ష్య పనితీరు కారణంగా మంత్రివర్గంలో మార్పులు చేర్పులు చేపట్టాలని సీఎం భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే తాను విదేశీ పర్యటనకు వెళ్తుండడంతో ఈలోపే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని స్టాలిన్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఆ మేరకు ఆయన ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిసింది. బుధ, గురువారాల్లో శుభముహూర్తాలు ఉండడంతో ఈ రెండు రోజుల్లో ఏదో ఒక రోజు మంత్రివర్గం చేపట్టే అవకాశముందని సచివాలయ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. అయితే బుధవారం నాడే సీఎం ముహూర్తం ఖరారు చేశారని డీఎంకే వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల పార్టీని, ప్రభుత్వాన్ని ఇరుకునబెట్టేలా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆర్థికశాఖ మంత్రి పీటీఆర్ పళనివేల్ త్యాగరాజన్‌పై వేటు పడడం ఖాయమని చర్చ జరుగుతోంది. అదేవిధంగా పాడిపరిశ్రమల శాఖ మంత్రి ఆవడి నాజర్, ఆది ద్రావిడ సంక్షేమ శాఖ మంత్రి కయల్‌విళి సెల్వరాజ్, పర్యాటకశాఖ మంత్రి కె.రామచంద్రన్ పనితీరు పట్ల కూడా సీఎం అసంతృప్తిగా వున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# అల్లర్లకు అరవై మంది బలి!

**మృతులకు 5 లక్షలు, సీరియస్ గాయాలకు 2 లక్షలు**

**లూటీ చేసిన ఆయుధాలిచ్చేయండి: ముఖ్యమంత్రి**



గత కొన్ని రోజులుగా ఈశాన్య రాష్ట్రాన్ని కుదిపేసిన జాతి హింసలో 60 మంది మృతి చెందారని, 231 మంది గాయపడ్డారని, మతపరమైన స్థలాలు సహా 1,700 ఇళ్లు దగ్ధమయ్యాయని మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ సోమవారం తెలిపారు. విలేకరులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, తీవ్రగాయాలైన వారికి రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించిందని తెలిపారు. "ఇవి చాలా చాలా దురదృష్టకర సంఘటనలు. వీలైనంత త్వరగా శాంతిని నెలకొల్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా"నని సింగ్ అన్నారు. హింసాకాండలో దేవాలయాలు, చర్చిలు సహా 1,700 ఇళ్లు దగ్ధమయ్యాయని చెప్పారు. ఇళ్లు ధ్వంసమైన వారికి రూ.2 లక్షలు చెల్లిస్తామని, ప్రభుత్వమే వాటిని నిర్మిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. "మణిపూర్‌లో జరిగిన దురదృష్టకర సంఘటన నేపథ్యంలో, సహాయ శిబిరాల్లో చిక్కుకుపోయిన 20,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చిక్కుకుపోయిన మరో 10,000 మందిని వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. మానవ ప్రాణాలు విలువైనవి, ఇళ్లు, ఆస్తులను నాశనం చేయడం ఆమోదయోగ్యం కా'దని ఆయన చెప్పారు. భద్రతా దళ సిబ్బంది నుంచి 1041 తుపాకులు దోచుకోగా, వాటిలో 214 స్వాధీనం చేసుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తుపాకులు దోచుకెళ్లిన వారిని సమీప పోలీస్ స్టేషన్‌కు తిరిగి ఇవ్వాలని, లేని పక్షంలో 'సామూహిక కూంబింగ్ ఆపరేషన్' ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. అల్లర్లకు పాల్పడిన అక్రమార్కులపై 218 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

# నదిలో పడిన బస్సు

**15 మంది మృతి, 25 మందికి గాయాలు**

**మధ్యప్రదేశ్‌లో దుర్ఘటన**



మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో మంగళవారం ఉదయం 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎండిపోయిన నదిలో పడటంతో కనీసం 15 మంది మరణించారు. 25 మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఖార్గోన్ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) ధరమ్‌వీర్ సింగ్ మాట్లాడుతూ, 'బస్సు వంతెన రెయిలింగ్‌లతో ఢీకొనడంతో ఎండిపోతున్న స్థానిక నదిలో పడిపోయింది. డోంగర్ గ్రామానికి చెందిన స్థానిక నివాసి కిటికీ ప్యాన్ పగలగొట్టి చాలా మంది ప్రయాణికులను రక్షించాడు. బస్సు అతివేగంగా ఉండడంతో బ్రిడ్జిపై అదుపు తప్పిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, జిల్లా యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 50,000, స్వల్పంగా గాయపడిన వారికి రూ. 25,000 చొప్పున తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించింది. ఈ వ్యవహారంపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు.

## పీఎఫ్ఐ కుట్ర కేసు: ఎన్ఐఏ దాడులు

నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) చట్టవ్యతిరేక కార్యకలాపాల కేసుకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మంగళవారం తమిళనాడులోని ఆరు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. చెన్నై, మదురై, దిండిగల్, తేని జిల్లాల్లో దాడులు కొనసాగుతున్నాయని పీఎఫ్ఐ మదురై ప్రాంతీయ అధ్యక్షుడు మహ్మద్ ఖైజర్, తేని ఎస్‌డీపీఐ జిల్లా కార్యదర్శి సాదిక్ అలీని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది ప్రారంభంలో కేసు నమోదు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు, దాదాపు డజను మంది పీఎఫ్ఐ క్యాడర్‌ను ఎన్ఐఏ అరెస్టు చేసింది.

## దినకరన్‌తో పన్నీర్ సెల్వం దోస్తీ

అన్నాడీఎంకే బహిష్కృత నేత ఓ పన్నీర్‌సెల్వం (ఓపీఎస్) సోమవారం అమ్మ మక్కల్ మున్నేత్ర కజగం అధినేత టీటీవీ దినకరన్‌ను కలిశారని, తమిళంలో ఎడప్పాడి కె. పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడీఎంకే, అధికార డీఎంకేలను ఢీకొట్టేందుకు నేతలు వర్కింగ్ ఎరేంజ్‌మెంట్‌ను ప్రకటించారు. దినకరన్‌తో తెగతెంపులు చేసుకున్న ఆరేళ్ల తర్వాత పన్నీర్‌సెల్వం ఆయనతో చేతులు కలిపారని, సీపీఐ, సీపీఐ(ఎం)ల మధ్య పొత్తు మాదిరిగానే పన్నీర్‌సెల్వం, దినకరన్‌ల మధ్య కొత్త ఒప్పందం ఖరారైందని ప్రముఖ నేత పన్రుటి ఎస్ రామచంద్రన్ తెలిపారు.


## నేడు యుపీలో ఉప ఎన్నికలు

ఉత్తరప్రదేశ్‌లోని స్వర్, ఛన్‌బే అసెంబ్లీ నియోజకవర్గాలకు బుధవారం జరగనున్న ఉప ఎన్నికలో అధికార సంకీర్ణం, ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొనివుంది. ఎట్టి పరిస్థితుల్లోను విజయం సాధించి తీరాలనే పట్టుదలతో సమాజ్‌వాది పార్టీ ఉంది. మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ ఉప ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. కాంగ్రెస్ తన అభ్యర్థిని ఛన్‌బేలో మాత్రమే నిలిపింది. రాజకీయ నాయకులు కర్ణాటకలో ప్రచారం లేదా ఉత్తరప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలతో బిజీగా ఉన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అమెరికా అధ్యక్ష పదవికి మళ్లీ పోటీ చేయాలనుకుంటున్నా... పదవీ బాధ్యతల నిర్వహణకు వృద్ధాప్యం అడ్డు కాబోదు. వయసుతో వచ్చిన అనుభవం, వివేకం దేశాధ్యక్షునిగా రాణించడానికి తోడ్పడతయాయి.

– జోబైడెన్, అమెరికా అధ్యక్షుడు



# దౌత్యవేత్తల కాన్వాయ్‌పై దాడి

## కాల్పులకు తెగబడిన సాయుధ బృందం

## మయన్మార్‌లో గతి తప్పుతున్న పరిస్థితులు

మయన్మార్‌లో 2021 ఫిబ్రవరిలో ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వాన్ని కూలదోసి సైనిక తిరుగుబాటు ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఎప్పుడేం జరుగుతోందో తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. సైనిక జుంటా ప్రభుత్వాన్ని వ్యతిరేకించే ప్రజలపై దాడులు, మరణశిక్షలు సర్వసాధారణమైన స్థితిలో దౌత్యవేత్తలపై కూడా దాడులకు దుండగులు పాల్పడుతున్నారు. తాజాగా దౌత్యవేత్తల కాన్వాయ్‌పై సాయుధ దుండగులు కాల్పులకు తెగబడడం విస్మయానికి గురిచేస్తోంది. ఈ విషయాన్ని ఒక సైనికాధికారే కాకుండా దౌత్యవేత్త కూడా సోమవారం ధ్రువీకరించారు. ఈ దాడికి బాధ్యులెవరో తెలియరాలేదు. వాహనాల కాన్వాయ్‌లో ఇండోనేషియా, సింగపూర్ రాయబార కార్యాలయాల నుంచి దౌత్యవేత్తలు, అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్ (ఆసియాన్) ప్రాంతీయ కూటమి అధికారులున్నారు. కాన్వాయ్ 'మానవతా సహాయాన్ని అందజేయడానికి' తూర్పు తాంగ్గీ పట్టణానికి వెళుతుండగా దాడికి గురైంది. సీనియర్ సైనిక అధికారి కూడా దాడిని ధ్రువీకరించారు, కాన్వాయ్‌పై కాల్పులు జరిపినట్లు తెలిపారు. అయితే అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దౌత్యవేత్తలు, అధికారులు 'మానవతా సహాయాన్ని అందజేసేందుకు' వెళ్తున్నారని ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో సోమవారం తెలిపారు.




అయితే ఇటువంటి ఘటనలు మయన్మార్‌లో శాంతి కోసం ఇండోనేషియా, ఆసియాన్ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవని స్పష్టంచేశారు. బలప్రయోగం, హింస వల్ల చివరకు అమాయక ప్రజలే బాధితులవుతారని ఆయన వ్యాఖ్యానించారు. జుంటా ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి దేశంలోని మిగతా ప్రాంతాల్లాగా దక్షిణ షాన్ రాష్ట్రంలో హింసాకాండకు దూరంగా ఉంటున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో కూడా ఇటీవలి కాలంలో హింసాకాండ జరుగుతోందనేందుకు మనకళ్లముందు కొన్ని ఉదంతాలు నిలుస్తున్నాయి. గత మార్చి నెలలో ఈ ప్రాంతానికి చెందిన ఒక ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నవారిపై జరిగిన దాడిలో సుమారు 30 మంది మరణించారు. ఈ వారంలో ఆగ్నేయాసియా నేతలు ఇండోనేషియాలో మయన్మార్ సంక్షోభంతో శిఖరాగ్ర సమావేశం కోసం సమావేశమవుతారు.

## గాజాపై తాజా దాడుల్లో 12 మంది మృతి

పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ ఉద్యమం (పీఐజే) సభ్యులపై సోమవారం తాజాగా ఇజ్రాయెల్ దళాలు జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 12 మంది మరణించారు. పీఐజే ముగ్గురు నేతల భార్యలు, పిల్లలు ఈ దాడుల్లో మరణించారని తెలుస్తోంది. ఇజ్రాయెల్ వైమానిక దాడి గాజా సిటీ 'మధ్యలో' నివాస అపార్ట్‌మెంట్ భవనాన్ని తాకింది. పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ ఉద్యమానికి చెందిన ముగ్గురు సభ్యులను హతమార్చిన గాజాపై రాత్రిపూట వైమానిక దాడులు జరిగిన తరువాత, పాలస్తీనా రాకెట్ల కోసం నిర్దేశించిన బాంబు షెల్టర్‌లకు దగ్గరగా ఉండాలని ఇజ్రాయెల్ నివాసితులకు సైన్యం సూచనలిచ్చింది. తాజా గాజా దాడులకు ఇజ్రాయెల్ 'మూల్యం చెల్లిస్తుందని' హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియే చెప్పారు. ఈ దాడుల్లో 40 ఇజ్రాయెల్ సైనిక విమానాలు, డ్రోన్‌లు పాల్గొన్నాయి.

## రష్యా దాడులతో నిద్రలేని రాత్రులు

ఉక్రెయిన్ రాజధాని కైవ్, ఉక్రెయిన్‌లోని మూడింట రెండు వంతుల అంతటా ఎయిర్ రైడ్ సైరన్లతో గతవారమంతా మార్మోగుతుండడం, మాస్కో గతవారం నుంచి రాత్రిళ్లు దాడులకు పాల్పడుతుండడంతో ఉక్రెయిన్లు అసలు నిద్రించడం లేదు. ఉక్రెయిన్ ఎమర్జెన్సీ సర్వీసెస్ మంగళవారం తెల్లవారుజామున కైవ్, చాలా మధ్య, తూర్పు ఉక్రెయిన్‌కు వైమానిక దాడుల హెచ్చరికలు జారీ చేసింది. దాడుల పరిణామం పశ్చిమాన వైన్నిట్యా నుంచి అన్ని తూర్పు ప్రాంతాలకు, దక్షిణాన ఖెర్సన్, నల్ల సముద్రంలోని ఒడెసా ప్రాంతాలకు విస్తరించిందని రాయిటర్స్ వార్తా సంస్థ నివేదించింది. దాడిని తిప్పికొట్టేందుకు నగర వైమానిక రక్షణ దళాలు పనిచేస్తున్నాయని కైవ్‌లోని అధికారులు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున ఉక్రెయిన్‌లోకి రష్యా డ్రోన్లు, క్షిపణుల దాడులతో కనీసం నలుగురు మరణించారు.

# దక్షిణచైనా సంద్రంలో చైనా నౌకల అలజడి

## ఆసియాన్ నౌకాదళ డ్రిల్స్‌కు అంతరాయమే ఉద్దేశం

దక్షిణ చైనా సముద్రంలో భారత్, ఆసియాన్ దేశాల నౌకాదళాలు డ్రిల్‌లో పాల్గొంటున్న ప్రాంతానికి చైనా సముద్ర మిలీషియాకు చెందిన బోట్లు చేరుకున్నాయని సోమవారం భారత వర్గాలు తెలిపాయి. వాటికా విన్యాసాన్ని భయపెట్టడానికి, అంతరాయం కలిగించడానికి చైనా మిలీషియాను ఉపయోగిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ ఆరోపణలపై రాయిటర్స్ ప్రతినిధి చైనా అధికారులను ప్రశ్నించగా ఎటువంటి ప్రతిస్పందన రాలేదు. భారత, వియత్నాం ప్రభుత్వాలు వ్యాఖ్యానించడానికి నిరాకరించాయి. వియత్నామీస్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో చైనా నౌకలున్నాయని, చైనా పడవలు వారి వైపునకు వెళ్లాయని భారత వర్గాలు తెలిపాయి.


భారత అధికారులు కనీసం ఐదు మిలీషియా బోట్ల కదలికలను ట్రాక్ చేస్తున్నారు. మీడియాతో మాట్లాడటానికి అధికారం లేనందున వివరాలు తెలిపేందుకు ఇష్టపడలేదు. ఒక చైనా పరిశోధనా నౌక కూడా ఈ పడవలను అదే ప్రాంతం వైపు అనుసరిస్తోందని వారు తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో దక్షిణ చైనా సముద్రంలో



ప్రాజెక్ట్ మ్యూషకు నాయకత్వం వహిస్తున్న రే పావెల్, ఈ బోట్లు ఆ ప్రాంతంలోని కియోంగ్ సన్షా యు మిలీషియా ఫ్లీట్‌కు చెందినవని చెప్పారు. ఇటువంటి మిలీషియాలు వాణిజ్య ఫిషింగ్ బోట్‌లను కలిగి ఉంటాయి. చైనీస్ పరిశోధనా నౌక జియాంగ్ యాంగ్ హాంగ్ 10 ఒక సమయంలో పాల్గొనే వియత్నామీస్ యుద్ధనౌకకు 10 మైళ్ల దగ్గరగా వచ్చిందని ఫామ్ చెప్పారు. చైనా సంవత్సరాలుగా మొత్తం దక్షిణ చైనా సముద్రంపై సార్వభౌమాధికారాన్ని ప్రకటించింది. ఈ ప్రాంతంలో ఇతర మిలిటరీల ఉనికికి సున్నితంగా ఉంది. 2020లో హిమాలయాల్లో తమ సైన్యాల మధ్య జరిగిన ఘర్షణలో 24 మంది సైనికులు మరణించినప్పటి నుంచి భారత్, చైనాల మధ్య సంబంధాలు కూడా క్షీణించాయి.

## ఐశ్వర్య మృతదేహం స్వదేశానికి!

### భారత కాన్సులేట్ సాయం



టెక్సాస్ మాల్‌లో శనివారం ఒక శ్వేతజాతీయుడు జరిపిన కాల్పుల్లో మరణించిన తెలంగాణకు చెందిన ఐశ్వర్య తాటికొండ (26) యువతి భౌతికకాయాన్ని భారత్‌కు పంపేందుకు అవసరమైన లాంఛనాలను పూర్తి చేయడంలో సహాయం చేస్తున్నట్లు భారత కాన్సులేట్ తెలిపింది. ఈ విషాద ఘటనలో ఇద్దరు భారతీయులు కూడా గాయపడ్డారని కాన్సులేట్ ధ్రువీకరించింది. మెకిన్నీకి చెందిన ఐశ్వర్య తన స్నేహితుడితో కలిసి షాపింగ్ చేస్తుండగా డల్లాస్‌లోని అలెన్ ప్రీమియం అవుట్‌లెట్స్‌లో గన్‌మెన్ మారిసియో గార్సియా కాల్పులు జరిపాడు. శనివారం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో దుకాణదారుల గుంపులు ఔట్‌డోర్ మాల్‌లో కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆమె స్నేహితుడికి గాయాలయ్యాయి. అమెరికాలో ఉన్నత చదువులు చదివి, అక్కడే ఉద్యోగం సంపాదించిన ఐశ్వర్య ఐదేళ్ల క్రితం యుఎస్ వెళ్లింది. తాను స్థిరపడిన తరువాతే పెళ్లి చేసుకుంటానని తల్లిదండ్రులతో చెప్పేది. ఆ దిశలోనే తన భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు కృషిచేస్తున్న యువతి ఇలా అనూహ్య మరణం పలువురిని కలచివేసింది. ఇక్కడ జరిగిన కాల్పుల్లో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు.

## భవిష్యత్తులో ఏఐ వల్ల 80 శాతం ఉద్యోగాలు ఉఫ్!

భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు వల్ల 80 శాతం ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులుత్పన్నమవుతాయని అమెరికా -బ్రెజిలియన్ పరిశోధకుడు బెన్ గోర్ట్‌జెల్ అభిప్రాయపడ్డారు.

మానవుని మేధస్సును సవాలు చేసే యంత్ర జ్ఞాన సామర్థ్యాల యుగం రానుందని ఆయన చెప్పారు. హ్యూమనాయిడ్ రోబోలు వృద్ధులకు సాంగత్యం, పనుల్లో సహాయం, విద్య వంటి ప్రయోజనాలను అందించగలవని ఆయన హైలైట్ చేశారు.

## తైవాన్‌కు 500 మిలియన్ డాలర్ల ఆయుధ ప్యాకేజీ

ఆయుధాల సేకరణలో జాప్యాన్ని భర్తీ చేయడానికి అమెరికా నుంచి 500 మిలియన్ డాలర్ల ఫాస్ట్ ట్రాక్ చేయబడిన ఆయుధ ప్యాకేజీని తైవాన్ అందుకోనుంది. చైనా నుంచి నిరంతరం దండయాత్ర ముప్పును తైవాన్ ఎదుర్కొంటోంది. 500 మిలియన్ డాలర్ల ప్యాకేజీ వివరాలు ఇంకా ఖరారు కాలేదు.

చైతన్యరథం

బాలింతలు రైస్‌కు బదులుగా బార్లీ, బ్రౌన్‌రైస్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. సీజన్ ఫ్రూట్స్, ఆకుకూరలు తప్పకుండా తీసుకోవాలని, మెంతులను ప్రతిరోజు ఏదో ఒక రూపంలో తీసుకోవాలంటున్నారు.



https://www.telugudesam.org/

# అమ్మ స్ఫూర్తితో అందాల పోటీల్లో..



అందాల కిరీటం అందుకోవాలంటే ఆషామాషీ కాదు.. కిరీటాన్ని సాధించడమే మోడలింగ్‌లో ఉంటే ప్రతి అమ్మాయి కల. అందుకే దానికోసం నిరంతరం కష్టపడతారు. శరీర కొలతలే కాకుండా అందమైన మనసుతోనూ మెప్పించాల్సి ఉంటుంది. ఇలా పలు పరీక్షల్లో నిలవాలి. అలా పలు పరీక్షల్లో నెగ్గి ఫెమినా మిస్ ఇండియా తుది పోరులో పోటీపడుతున్న మన అమ్మాయి గురించి తెలుసుకుందాం. 'నాన్న వ్యాపార పనుల్లో తరచుగా బయటికి వెళుతుంటారు. అయిదుగురు పిల్లలం. మా అందరి బాగోగులు అమ్మే చూసుకునేది. మమ్మల్ని చూసుకోవడంలో తను పెట్టిన శ్రద్ధ తన కెరియర్‌పై పెట్టుంటే ఎన్నో విజయాలు సాధించేది. కష్టపడేతత్వం, ఓర్పు తన నుంచే నేర్చుకున్నా' అంటుందీ 25 ఏళ్ల హైదరాబాదీ. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్. ఫ్లైట్ అటెండెంట్‌గా కొనసాగుతూనే ఖాళీ సమయంలో వివిధ సంస్థలు, డిజైనర్లకు మోడల్‌గా చేసింది. 'అమ్మ క్యాన్సర్ నుంచి బయటపడింది. అందుకే క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా'అనే ఊర్మిళ స్నేహితురాలి సలహాతో 'మిస్ ఇండియా' పోటీలకు ప్రయత్నించింది. 'మోడలింగ్ రంగంలో పోటీ ఎక్కువ. నేను సరిపోతానా అనుకున్నా. ఉద్యోగం, మోడలింగ్ మధ్య ఒక్కోసారి నిద్రకీ సమయముండదు. అయినా ప్రయత్నించి, తుది ఎంపికలో నిలిచా. తెలంగాణ తరపున పోటీ పడుతున్నా' అంటోన్న ఊర్మిళ 'కష్టాలకు భయపడి దేన్నీ ప్రయత్నించకుండా వదిలేయొద్దు. ఇప్పుడు కష్టమనిపించిందే రేపు ఊహించని ఫలితాలను ఇస్తుంది. మిమ్మల్ని మీరు నమ్మి నచ్చింది చేస్తూ వెళ్లండి' అని సలహానీ ఇస్తోంది.

హెల్త్ డెస్క్

## అవాంఛిత రోమాలు ఎలా తొలగించాలి?

మహిళలు ఆసక్తి చూపించేది తమ అందం పైనే.. అందరిలో తానే అందంగా కనబడాలని అనుకుంటారు. ఎంత అందంగా ఉన్నా, ముఖంపై వెంట్రుకలు ఉంటే అవి వారి అందాన్ని తగ్గిస్తాయి. కొంతమందికి పెదవులపై అవాంఛిత రోమాలు. ఉండటంతో చాలా గిల్టీగా ఫీలవుతారు. అవాంఛిత రోమాలు ఉన్నట్లయితే మీ అందమైన ముఖాన్ని దాచి వేయకుండా సహజ పద్ధతిలోనే అవాంఛిత రోమాలను తొలగించుకోవచ్చు. ఒక చెంచా పసుపు, శనగపిండి, బియ్యం పిండిలో పాలు కలిపి.. ఆ మిశ్రమాన్ని అవాంఛిత రోమాలపై అప్లై చేసి 20 నిమిషాల తర్వాత మృదువుగా - మర్దన చేసి కడిగివేయాలి. ఇలా వారానికి ఒకటి లేదా రెండు సార్లు చేస్తే అవాంఛి రోమాలు తగ్గుతాయి. కొంతమందిలో హార్మోన్స్ ప్రభావంతో ముఖంపై అవాంఛిత రోమాలు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## బాలింతల కోసం బలవర్ధకమైన ఆహారం..

గర్భంతో ఉన్నప్పుడు ఎంతో కేరింగ్‌గా ఉండే మహిళలు డెలివరీ తర్వాత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం మానేస్తుంటారు.కానీ, అలా చేయడం వల్ల అనేక సమస్యలు ఎదర్కోవాల్సి వస్తుంది. వాస్తవానికి గర్భిణి కంటే బాలింతకే పౌష్టికాహారం ఇవ్వాలి.అప్పుడే వారు ఆరోగ్యంగా, బలంగా మారతారు. సాధారణంగా బాలింతల్లో రక్త హీనత సమస్య ఎక్కువగా ఉంటుంది.ఇలాంటి సమయంలో ఖర్జూరాలు, డ్రై ఫ్రూట్స్, తేనే, బెల్లం, బీట్‌రూట్, క్యారెట్ తీసుకోవాలి.వీటి వల్ల రక్త వృద్ధి జరుగుతుంది.మరియు ఇనుము అధికంగా ఉంటే ఓట్స్‌ను కూడా డైట్‌లో చేర్చుకోవాలి. తద్వారా రక్త హీనత తగ్గడంతో పాటు అలసట, నీరసం రాకుండా ఉంటుంది. పచ్చి బొప్పాయి తీసుకోవడం వల్ల బాలింతలకు బోలెడన్ని పోషకాలు లభిస్తాయి. అదే సమయంలో పిల్లలకు సరిపడా పాలు వృద్ధి చెందేలా చేస్తుంది. వెల్లుల్లి బాలింతల్లో పాలు పెరిగేందుకు, రోగ నిరోధక శక్తిని బలపడేలా చేస్తుంది. కాబట్టి, వెల్లుల్లిని ఖచ్చితంగా డైట్‌లో చేర్చుకోవాలి.ఇక ప్రతి రోజు పాలు, పెరుగు, మజ్జిగ తప్పని సరిగా తీసుకోవాలి. వీటి వల్ల బాలింతలకు కాల్షియం, ఏ, డీ విటమిన్స్ లభిస్తాయి.



హెల్త్ డెస్క్

## సిజేరియన్ తర్వాత.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఈ రోజుల్లో సహజ కాన్పు ఊసే లేదు. తల్లి, బిడ్డ ఆరోగ్యంపై రిస్క్ పడకుండా... తగ్గించడానికి ఇదొక్కటే దారిగా మారింది. కొంతమందికి అత్యవసర పరిస్థితుల్లో సిజేరియన్ చేయక తప్పడం లేదు. ఇలాంటి సమయంలో ఎలా ఉండాలి.. ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి అనే దానిపై పెద్దగా అవగాహన లేదు. సిజేరియన్ తర్వాత కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే తల్లి, శిశువుకు అనారోగ్యం తప్పదంటున్నారు ప్రసూతి వైద్య నిపుణులు. మరీ ఆ జాగ్రత్తలు తెలుసుకోవాలిగా.. సిజేరియన్ తర్వాత కుట్లు వేస్తారు. ఈ కుట్లు శరీరంలో కలిసిపోవడానికి కొన్ని రోజులు సమయం పడుతుంది. అలాగే సర్జరీ జరిగిన పార్ట్ తడి తగలకుండా జాగ్రత్తపడాలి. సర్జరీ తర్వాత.. పొట్టపై ఒత్తిడి పెంచే బిగుతుగా ఉండే జీన్స్, లెగ్గింగ్స్ వేసుకోవద్దు. సిజేరియన్ తర్వాత మూడు నెలలు పాటలు పాటించాల్సి ఉంటుంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



మలయాళ చిత్రం 'బ్రో డాడీ' సినిమా తెలుగు రీమేక్‌లో చిరంజీవి నటించబోతున్నారని గత కొంతకాలంగా వార్తలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం తెలుగు రీమేక్‌కు చిరంజీవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిసింది.




30

ఎన్టీఆర్30 సినిమా 2024 ఏప్రిల్ 5న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## పూజాకు బాలీవుడ్‌లో బంపర్ ఆఫర్

గత రెండేళ్లుగా పూజా సినీ కెరీర్ చూసుకుంటే ఒక్క హిట్ కూడా లేదు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' తర్వాత పూజా నటించిన 6 సినిమాలు పెవీలియన్ బాట పట్టాయి. సౌత్‌లో ఫ్లాపులు పలకరిస్తున్నాయని నార్త్‌కు వెళ్తే.. నార్త్‌లో కూడా ఇదే పరిస్థితి. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలుండగా.. లేటెస్ట్‌గా బాలీవుడ్‌లో మరో ఆఫర్ పట్టేసింది ఈ బ్యూటీ. షాహిద్ కపూర్ హీరోగా చేయబోయే 'కోయి షక్'లో పూజానే హీరోయిన్‌గా ఎంపికయ్యిందని టాక్. ఈ సినిమాను మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్నాయి. మలయాళంలో ఆయన సినిమాలకు తిరుగులేదు. మోహన్‌లాల్, దుల్కర్, పృథ్విరాజ్ వంటి హీరోలకు బ్లాక్ బస్టర్ సినిమాలిచ్చాడు. ప్రస్తుతం పూజా తెలుగులో ఎస్ఎస్ఎంబి సినిమా చేస్తుంది. మహేష్‌బాబు హీరోగా నటిస్తున్న ఈ సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూడు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నాలుగో షెడ్యూల్ కోసం ముస్తాబవుతుంది.



## విజువల్ వండర్‌లా ఆదిపురుష్ ట్రైలర్

సోమవారం ఫ్యాన్స్ కోసం స్పెషల్‌గా ఏఎమ్‌బి మాల్‌లో ఆదిపురుష్ ట్రైలర్‌ను స్క్రీనింగ్ చేశారు. టీజర్‌కు వంద రెట్లు మెరుగ్గా ట్రైలర్ ఉందని, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయంటూ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా మేకర్స్ యూట్యూబ్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. సీతను రావణుడు అపహరించడంతో మొదలుపెట్టి రాముడి ఆగమనం, అయోధ్య పరిచయం ఇలా కొనసాగించి చివరికి రామ, రావణ యుద్ధం షాట్లతో ట్రైలర్‌ను ముగించారు. ఎట్టకేలకు ప్రభాస్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేసే టైమ్ వచ్చింది. ట్రైలర్ మాత్రం రచ్చ లేపింది. విజువల్స్ వేరే లెవల్లో ఉన్నాయి. ముఖ్యంగా ప్రభాస్ లుక్స్ విషయంలో మాత్రం ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. శివలింగం ముందు సైఫ్ అలీఖాన్ పూజ చేస్తున్న షాట్ అదిరిపోయింది. డైలాగ్స్ అయితే గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. ఇక ట్రైలర్‌తో సినిమాపై ఎక్కడలేని అంచనాలు నెలకొన్నాయి.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.




## ఆసియా వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో అజిత్‌కు అగ్రస్థానం

ఆసియా వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో గ్రూప్-బిలో భారత లిఫ్టర్ అజిత్ నారాయణ అగ్రస్థానంలో నిలిచాడు. సోమవారం 73 కేజీల కేటగిరిలో స్నాచ్‌లో 139 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 168 కేజీలు లిఫ్ట్ చేసిన అజిత్.. మొత్తం మీద 307 కేజీలతో నంబర్‌వన్ స్థానం సాధించాడు. ఇదే విభాగంలో మరో భారత లిఫ్టర్ అచింత షూలి రెండో స్థానంలో నిలిచాడు.ఈ టోర్నీలో భారత్ మూడు రజతాలు గెలిచింది. ఇందులో బింద్యారాణి (55 కేజీలు) రెండు పతకాలు సాధించగా.. లాల్‌రిమంగ (67 కేజీలు) ఒకటి నెగ్గాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

చెన్నై x ఢిల్లీ
చెన్నై-రా.7.30

# పాకిస్థాన్‌కు భారీ షాక్.. చేజారిన ఆసియా కప్ ఆతిథ్యం



సియా కప్ 2023 నిర్వహణపై అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా ఆసియా కప్ జరగాల్సి ఉంది. కానీ భద్రతా కారణాలతో పాకిస్థాన్‌కు వెళ్లేందుకు తాము సిద్ధంగా లేమని బీసీసీఐ వాదిస్తోంది. తాత్కలిక వేదికగా మ్యాచ్‌లు నిర్వహించేందుకు కూడా తాము సిద్ధమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) వెల్లడించింది. భారత్‌తో జరిగే మ్యాచ్‌లను మాత్రమే తాత్కలిక వేదికగా నిర్వహించి.. మిగతా మ్యాచ్‌లను పాక్‌లో జరుపుతామని తెలిపింది. ఈ ప్రతిపాదనను కూడా వ్యతిరేకించిన భారత్.. వెంటనే టోర్నీని బహిష్కరించాలని కోరాడు. ఈ క్రమంలోనే తాజాగా పాకిస్థాన్ లో టోర్నీ నిర్వహిస్తే తాము వెళ్లబోమని శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ), బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ), ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డులు బీసీసీఐకి మద్దతు తెలిపాయి. దీంతో ఆసియాకప్‌ను తటస్థ వేదికపై నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రిపోర్ట్ ప్రకారం.. ఆసియా కప్ నిర్వహణ వేదికపై ఈ నెలాఖరున ఆసియా క్రికెట్ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఆసియాకప్ స్థానంలో ఐదుగురు జట్లతో కూడిన టోర్నీని నిర్వహించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్ కనుక తమ జట్టును పాకిస్తాన్‌కు పంపకుండా ఆసియా కప్‌ను బాయ్‌కాట్ చేస్తే.. తాము కూడా ఈ ఏడాది చివర్లో జరిగే వన్డే వరల్డ్ కప్‌ను బాయ్‌కాట్ చేస్తామని పీసీబీ హెచ్చరిచింది. అయినా కూడా బీసీసీఐ తగ్గేదేలే అంటూ దూసుకెళ్తోంది. భారత జట్టు చివరగా 2008లో ఆసియా కప్ కోసమే పాక్‌కు వెళ్లింది. ఆ టోర్నీలో ఫైనల్ చేరిన టీమిండియా.. చివర్లో శ్రీలంక చేతిలో 100 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ తర్వాత ముంబై ఉగ్రదాడి నేపథ్యంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ తర్వాత 2012-13లో పాకిస్తాన్ జట్టు భారత్‌లో పర్యటించింది. అప్పటి నుంచి మళ్లీ రెండు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీసులు జరగడం లేదు.